తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

గురువారం

06 ఆగస్టు 2026


## నేటి నుంచి కొత్త విధానంలోనే ఎరువుల విక్రయాలు

- **పాత విధానానికి నేటితో ముగింపు**
- **అన్ని సబ్సిడీ ఎరువులకు ఒకే డిజిటల్ వ్యవస్థ**
- **రైతులు ఆందోళన చెందొద్దు**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ బ్యూరో, ఆగస్టు 5 (జనంసాక్షి):**
రాష్ట్రంలోని రైతులకు ఎరువుల పంపిణీలో పారదర్శకత, వేగం, సమర్థత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త డిజిటల్ వ్యవస్థ ద్వారా ఇకపై అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఇప్పటివరకు అమలులో ఉన్న పాత విధానం నేటి సాయంత్రం వరకు మాత్రమే కొనసాగుతుందని, ఆ తర్వాత కొత్త విధానం అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. రైతులు తమ వివరాలను కొత్త వ్యవస్థలో నమోదు చేసుకుని, రూపొందిన ప్రత్యేక సంకేతాన్ని ఎరువుల విక్రయ కేంద్రంలో చూపిస్తే అవసరమైన ఎరువులు పొందవచ్చన్నారు. ఈ విధానంతో ఎరువుల నిల్వలు, విక్రయాలు, సబ్సిడీ పంపిణీపై పూర్తిస్థాయి పర్యవేక్షణ ఉండడంతో పాటు అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట పడుతుందని తెలిపారు.



కొత్త విధానంపై సందేహాలు ఉంటే తమ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు.
జిల్లాలో ప్రస్తుతం సుమారు రెండు వేల ఎనిమిది వందల నలభై ఆరు మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా అవసరమైన మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ విజ్ఞప్తి చేశారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- **నకిలీ స్టాక్ మార్కెట్ ప్రకటనలను నమ్మొద్దు**
- **ఉద్యోగాల పేరుతో డబ్బులు అడిగితే జాగ్రత్త**
- **సైబర్ భద్రతపై ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకోవాలి**
- **మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**మెదక్ బ్యూరో, ఆగస్టు 5 (జనంసాక్షి):**
సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా కొత్త రూపాల్లో పెరుగుతున్నాయని, ప్రజలు డిజిటల్ ప్రపంచంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. జాతీయ సైబర్ జాగృత్ దివస్ సందర్భంగా తెలంగాణ సైబర్ భద్రతా విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సురక్షాకా తిరంగా – సైబర్ స్వతంత్ర తెలంగాణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సైబర్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.తెలంగాణలో ప్రతిరోజూ సైబర్ నేరాల కారణంగా కోట్ల రూపాయలను ప్రజలు కోల్పోతున్నారని ఎస్పీ తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో కనిపించే నకిలీ స్టాక్ మార్కెట్ పెట్టుబడి ప్రకటనలను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. మోసగాళ్లు ముందుగా సందేశాల బృందాల్లో చేర్చి, కొందరు భారీ లాభాలు పొందినట్లు నకిలీ చిత్రాలు, సందేశాలు చూపిస్తూ నమ్మకం కల్పిస్తారని, తొలుత స్వల్ప లాభాలు వచ్చినట్లు చూపించి అనంతరం పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టించి మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి వివిధ రకాల రుసుముల పేరుతో డబ్బులు అడిగితే వెంటనే అప్రమత్తం కావాలని సూచించారు. ఒకసారి డబ్బులు చెల్లించిన తర్వాత మరో రుసుము, ఇంకో రుసుము అంటూ వరుసగా డబ్బులు వసూలు చేస్తారని, చివరకు భారీ మొత్తంలో నష్టపోయిన తర్వాతే బాధితులకు మోసం జరిగిన విషయం తెలుస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగం ఇచ్చే సంస్థ అభ్యర్థికి జీతం చెల్లిస్తుందని, ఉద్యోగం ఇవ్వడానికి అభ్యర్థి నుంచి డబ్బులు ఎందుకు తీసుకుంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ ఆలోచించాలని సూచించారు.



ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాంకు ఖాతా వివరాలు, ఒక్కసారి మాత్రమే ఉపయోగించే రహస్య సంఖ్య, రహస్య సంకేతపదం, నగదు యంత్రం కార్డు వివరాలు వంటి వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని ఎస్పీ సూచించారు.
సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలు, నకిలీ ఖాతాలు, నకిలీ అనుసంధానాల ద్వారా జరిగే సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఒక తొమ్మిది మూడు సున్నా సహాయ సంఖ్యకు సమాచారం అందించి, జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదు వేదికలో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.
విద్యార్థులు సైబర్ భద్రతపై అవగాహన పెంచుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరుడిగా వ్యవహరించినప్పుడే సైబర్ స్వతంత్ర తెలంగాణ లక్ష్యం సాకారమవుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో సైబర్ భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఉప పోలీసు అధికారులు సుభాష్ చంద్రబోస్, ప్రసన్నకుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. హుస్సేన్, డాక్టర్ టి. మల్లేశం, వి. మురళి, డాక్టర్ ఆర్. శ్రీలత, సైబర్ నేరాల విభాగం సిబ్బంది సతీష్, సయ్యద్, సాయికిరణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

**చేర్యాల, ఆగస్టు 05(జనంసాక్షి):** ఆకునూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం రోజు ప్రభుత్వం నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాలలో భాగంగా పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా అందించిన యూనిఫాంలు,అక్షర అభ్యాసం, గర్భిణి స్త్రీలకు సీమంతం, అన్నప్రాసన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా గ్రామ సర్పంచ్ కొమ్ము రవి గారు పాల్గొని గర్భవతులకు, పిల్లలకు పండ్లు ఫలహారాలు అందజేశారు. ఉప సర్పంచ్ కడారీ పల్లవి భాస్కర్, గ్రామ పంచాయతీ పాలక వర్గం,గ్రామస్తులు పాల్గొని



కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉచిత పోలీస్ శిక్షణ ప్రారంభం

- **"మా కలలు సాకారం చేసే గుడి తెరిచారు" - నిరుద్యోగ యువత**

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 5(జనంసాక్షి):** గద్వాల పట్టణంలోని భీమ్ నగర్ ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్లో బుధవారం ఉదయం నుంచే హాలు నిండిపోయింది. చేతిలో నోట్‌బుక్స్, కళ్లలో కలలు.15 ఏళ్లుగా గద్వాల యువతకు ఉద్యోగాల వారధిగా ఉన్న బి కే యం ఆర్ స్టడీ సర్కిల్, ఇప్పుడు పోలీస్ ఉద్యోగాల కోసం మళ్లీ తలుపులు తెరిచింది.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఆయన సతీమణి బండ్ల జ్యోతి కలిసి ఉచిత పోలీస్ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు.



**"డబ్బులు లేక చదువు ఆపను"...**
హాలు వెనుక సీట్లో కూర్చున్న 22 ఏళ్ల రవి కళ్లల్లో నీళ్లు. "సార్, హైదరాబాద్ వెళ్లి కోచింగ్ తీసుకుందామంటే నెలకు 8000 కావాలి. నాన్న రైతు. నేను ఆటో నడుపుతున్నా. ఇక్కడ ఉచితంగా నాణ్యమైన శిక్షణ ఇస్తామంటే అది మా లాంటి వాళ్లకు వరం కదా" అన్నాడు.
అతని పక్కన కూర్చున్న దివ్య కూడా తలూపింది. "ఎస్సై అవ్వాలని 3 ఏళ్లుగా ప్రయత్నం. కానీ ఫీజు భారం. ఈ అవకాశం మిస్ చేసుకోను" అంది.

**లక్ష్య సాధనకు పట్టుదల అవసరం: జ్యోతి**
బికేఎమ్ఆర్ ఫౌండర్ కోచింగ్ కేంద్రం ప్రారంభిస్తూ బండ్ల జ్యోతి యువతతో మాట్లాడారు. "ఏ లక్ష్యాన్నైనా సాధించాలంటే ధైర్యం, కృషి, పట్టుదల ఉండాలి. అపజయాలు వచ్చినా తట్టుకునే సత్తా ఉండాలి. మీరు క్రమశిక్షణతో శ్రమిస్తే తప్పకుండా ఉద్యోగం సాధిస్తారు. గద్వాలకు మంచి పేరు తీసుకురండి" అని ఆకాంక్షించారు.

**రాష్ట్రస్థాయి ఫ్యాకల్టీతో ఉచిత శిక్షణ: ఎమ్మెల్యే**
ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ "గత 15 ఏళ్లుగా బికేయంఆర్ పేరుతో మూడు నెలల ఉచిత స్టడీ సర్కిల్ నడుపుతున్నాం. అన్ని ఖర్చులు మేమే భరిస్తున్నాం.ఇప్పుడు రాష్ట్రంలోని అత్యుత్తమ అధ్యాపకులతో పోలీస్ అభ్యర్థులకు శిక్షణ ఇస్తున్నాం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదవండి" అని పిలుపునిచ్చారు."ఒక యువకుడు ఉద్యోగం సాధిస్తే ఒక కుటుంబం బాగుపడుతుంది" అని ఆయన అన్నారు.
కార్యక్రమంలో గడ్డం కృష్ణారెడ్డి, మేకల్ సోమ్ పల్లె ప్రభాకర్ రెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ తుమ్మల విజయలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్,పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. వందలాది మంది నిరుద్యోగ యువతీ యువకులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు.

## విజన్ ఇండియా-2047 జాతీయ సదస్సుతో పాలమూరు ఖ్యాతిని దేశ వ్యాప్తంగా చాటుతాం

- **ఈ నెల 7,8 తేదిల్లో నిర్వహణ ...**
- **మొదటి రోజు కన్హా శాంతి వనంలో ...**
- **రెండవ రోజు పాలమూరు యూనివర్సిటీలో ....**
- **హాజరవ్వనున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు**
- **వివిధ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు, ప్రొఫెసర్లు ....**
- **రమేష్ బాబు పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్**

*మిగతా 12లో..*




**మహబూబ్‌నగర్ ప్రతినీది, ఆగస్ట్ 05(జనంసాక్షి):**
పాలమూరు యూనివర్సిటీ అధ్యర్యంలో నిర్వహించనున్న విజన్ ఇండియా –2047 జాతీయ సదస్సును ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ రమేష్ బాబు తెలిపారు . బుధవారం పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో పీఎం ఉషా పథకం కింద 100 కోట్లు నిధులు కేటాయించిన యూనివర్సిటీల్లో సదస్సు నిర్వహించేందుకు పాలమూరు యూనివర్సిటీ కి అవకాశం దక్కడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు . దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్‌లు , రిజిస్ట్రార్ మరియు ప్రొఫసర్స్ పాల్గొనబోతున్నారన్నారు. దేశంలో ఉండే గొప్ప గొప్ప యూనివర్సిటీల అధికారులు పాల్గొంటున్న ఈ జాతీయ సదస్సుతో పాలమూరు కు మరింత పేరు తెస్తుందని, పాలమూరు పేరు జాతీయస్థాయిలో నిలిచిపోనుందని అయన తెలిపారు.

# ప్రతి ఒక్కరికి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

- సైబర్ నేరాలకు దూరంగా ఉండాలి
- సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు
- అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి




**సంగారెడ్డి, ఆగస్టు 5 (జనంసాక్షి):** సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన కార్యక్రమంలో శాంతినగర్ లోని సెయింట్ ఆంథోనీస్ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, డిజిటల్ భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఇతరులతో పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. సైబర్ క్రైమ్ డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య, టౌన్ సీఐ రాము నాయుడు సైబర్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సెయింట్ ఆంథోనీస్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ డా.ఈ.సోలమన్ రెడ్డి, డైరెక్టర్ ఈ. విజయ్ రెడ్డి అతిథులను సత్కరించారు. కళాశాల విద్యార్థినులు రూపొందించిన సైబర్ భద్రత పోస్టర్లను పోలీసులు పరిశీలించి అభినందించారు. కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీస్, శ్రీ తేజ, రాయల్ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కల్హేర్ పీహెచ్‌సీలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం

- మొదటి 6 నెలలు తల్లిపాలు తప్పనిసరి డా. జేబా షాహిన్






**కల్హేర్,ఆగస్టు 05(జనంసాక్షి):** శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు అత్యంత ప్రాముఖ్యమైనవని కల్హేర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా.జేబా షాహిన్ తెలిపారు. బుధవారం కల్హేర్ పీహెచ్‌సీలో జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ టీచర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. జేబా షాహిన్ మాట్లాడుతూ పుట్టిన వెంటనే గంటలోపే తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువుకు "కొలస్ట్రమ్" అనే మొదటి పాలు అందుతాయని, అది శిశువుకు సహజ టీకాగా పనిచేస్తుందని చెప్పారు. మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, నీరు కూడా అవసరం లేదని స్పష్టం చేశారు. ఆరు నెలల తర్వాత పౌష్టికాహారంతో పాటు కనీసం 2 సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించడం వల్ల శిశువు శారీరక, మానసిక ఎదుగుదల బాగుంటుందని తెలిపారు. తల్లిపాల వల్ల తల్లికీ, బిడ్డకూ ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ఇన్ఫెక్షన్లు, అలర్జీలు, పోషకాహార లోపం వంటి సమస్యలు దూరమవుతాయని వివరించారు. బాటిల్ ఫీడింగ్ వల్ల వచ్చే అనర్థాల గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం బాలమణి, స్టాఫ్ నర్స్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# వరి ఎదుగుదల నిలిచిపోవడంతో రైతుల్లో ఆందోళన

- సిద్దన్నపేటలో వ్యవసాయ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన
- అవసరమైన చర్యల కోసం శాస్త్రవేత్తలకు నమూనాలను పంపిన అధికారులు



**నంగునూరు, ఆగస్టు 5 (జనంసాక్షి):** సమయానికి నారు పోసి, నాట్లు వేసినప్పటికీ వరి పంట ఆశించిన స్థాయిలో ఎదగకపోవడం, పైగా ఆకులపై పురుగు ఉధృతి కనిపించడంతో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామ రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా మండల వ్యవసాయ అధికారి బి. గీత, వ్యవసాయ విస్తరణ అధికారి సాయివర్మ బుధవారం గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.
గ్రామానికి చెందిన రైతు గజ్జెల మధుసూదన్ రెడ్డి పొలంలో వరి పంటను నిశితంగా పరిశీలించిన అధికారులు, నారు నాటి రెండు నెలలు గడిచినా, నాట్లు వేసి నెల రోజులు దాటినా మొక్కలు తగిన ఎదుగుదల కనబరచకపోవడాన్ని గమనించారు. కొన్ని చోట్ల మొక్కలు పసుపు రంగులోకి మారడం, ఎదుగుదల మందగించడం, పురుగు దాడి లక్షణాలు కనిపించడం వల్ల సమస్య తీవ్రతను అంచనా వేశారు. పంటలో కనిపించిన పురుగు నమూనాలతో పాటు వరి కర్రలను సేకరించి, ఖచ్చితమైన కారణాలను గుర్తించేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలకు పంపించారు. శాస్త్రవేత్తల నివేదిక వచ్చిన అనంతరం రైతులకు తగిన సాంకేతిక సూచనలు, నివారణ చర్యలు తెలియజేస్తామని అధికారులు వెల్లడించారు.
వ్యవసాయాధికారులు రైతులతో మాట్లాడి, ప్రస్తుతం ఎలాంటి పురుగుమందులను స్వయంగా పిచికారీ చేయవద్దని, శాస్త్రీయ నివేదిక వచ్చే వరకు వేచి ఉండాలని సూచించారు. పొలాల్లో నీటి మట్టాన్ని నియంత్రించడం, ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు పాటించడం, పురుగు ఉధృతిని నిరంతరం గమనిస్తూ వెంటనే వ్యవసాయ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. ఈ ఏడాది ఖరీఫ్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులకు వరి ఎదుగుదల మందగించడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే నారు, నాట్లు, ఎరువులు, కూలీల ఖర్చులు భారీగా పెరిగాయని, ఇప్పుడు పంట ఎదగకపోతే పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి ఉండదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపించి పంటను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.
వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం వరి ఎదుగుదల మందగించడానికి అనేక కారణాలు ఉండే అవకాశం ఉంది. వైరస్ లేదా ఫంగస్ వ్యాధులు, నేలలో పోషక లోపాలు, వేర్లకు సంబంధించిన సమస్యలు, నీటి నిర్వహణలో లోపాలు లేదా సూక్ష్మపోషకాల కొరత వంటి అంశాలు కూడా ఇందుకు కారణమై ఉండవచ్చు. అందుకే క్షేత్రస్థాయిలో పరిశీలనతో పాటు శాస్త్రీయ పరీక్షలు నిర్వహించి నివేదిక ఆధారంగా నివారణ చర్యలు చేపట్టడం అత్యంత అవసరమని అధికారులు పేర్కొంటున్నారు.
ఈ పరిశీలనలో గ్రామ సర్పంచ్ సంగు పురేందర్, రైతులు కత్తుల రాజిరెడ్డి, వంగర మల్లారెడ్డి, గజ్జెల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొని రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

## ఎమ్మెల్యే రోహిత్ కృషితో ఐదో వార్డులో

# రూ. 50 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

రెండు దశాబ్దాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన రోడ్డుకు శాశ్వత పరిష్కారం



**మెదక్ టౌన్, ఆగస్టు 5(జనంసాక్షి):** మెదక్ పట్టణంలోని ఐదో వార్డులో మెయిన్ రోడ్డు నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల మీదుగా వెళ్లే దెబ్బతిన్న రోడ్డును సీసీ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు రూ. 50 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ కృషి ఫలితంగా ప్రత్యేక పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి నిధి, ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల ద్వారా చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు.
గత ఇరవై సంవత్సరాలుగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న ఈ రోడ్డును శాశ్వతంగా అభివృద్ధి చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మందుగుల గంగాధర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, ఐదో వార్డు కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, సిరిమల్లె శ్రీనివాస్, బుద్ద రాజు, మామ జూనియర్, సత్యనారాయణస్వామి దేవాలయ పూజారి మధుసూదనాచారి తదితరులు పాల్గొన్నారు.

# కోహీర్ మండలంలో ఉస్మాన్ అల్-హజ్రీ ఆకస్మిక పర్యటన

- పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై నాయకులతో చర్చ






**కోహీర్, ఆగస్టు 5 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి జనాబ్ ఉస్మాన్ అల్-హజ్రీ బుధవారం కోహీర్ మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించి స్థానిక నాయకులతో సమావేశమయ్యారు.
పర్యటన సందర్భంగా కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సువర్ణ మల్లన్న పటేల్, మాజీ డిప్యూటీ ఎంపీపీ మహమ్మద్ షాకీర్ అలీ, కాంగ్రెస్ నాయకుడు అజ్జు పటేల్ ఉస్మాన్ అల్-హజ్రీకి ఘన స్వాగతం పలికారు.
ఈ సమావేశంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు విస్తృతంగా చర్చించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు చేరువ కావాలని నాయకులు అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ సర్పంచ్ అశోక్, ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అబ్దుల్ సత్తార్, అబ్దుల్ మతీన్, అబ్దుల్ రషీద్‌తో పాటు కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి

# ఉద్యోగ విరమణకు హాజరైన సర్పంచ్ లక్ష్మయ్య



**కోహెడ, ఆగస్టు 05(జనంసాక్షి):** మండలంలోని శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న లెన్నాని జగదీశ్వర్-విజయలక్ష్మి పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమం బుధవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయుడిని వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు,స్థానిక పాఠశాల యాజమాన్యం, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు ఘనంగా శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందజేసి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మానువాడ సరళ తదితరులు మాట్లాడుతూ జగదీశ్వర్ విద్యార్థులకు గత 37 సంవత్సరాల పాటు సేవలను అందించారని, రిసోర్స్ పర్సన్‌గా, మంచి గాయకుడిగా, అత్యుత్తమ యాంకర్‌గా కూడా ఆయన సేవలను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మానవాడ సరళ, ఏపిపిసి చైర్ పర్సన్ సిరికొండ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# సాధారణంగానే మండల స్థాయి సమావేశం



**శివ్వంపేట, ఆగస్టు 5 (జనంసాక్షి):** శివ్వంపేట మండల కేంద్రమైన శివ్వంపేట ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం కొత్తగా ఎన్నికైన సర్పంచులతో నిర్వహించిన తొలి సమావేశం కావడంతో ముందుగా వారు పరస్పరం పరిచయం చేసుకున్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ శాఖల పనితీరును వివరించారు. విద్యుత్ శాఖ ఏఈ పనితీరును వివరిస్తున్న సమయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సమక్షంలోనే పలువురు సర్పంచులు ఒక్కసారిగా లేచి విద్యుత్ అధికారులను నిలదీశారు. గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటులో నిర్లక్ష్యం, కిందకు వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయకపోవడం, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ఎల్‌సీలు ఇవ్వడంలో తీవ్ర జాప్యం, ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సభలో కొంతసేపు విద్యుత్ సమస్యలపై వాడివేడి చర్చ సాగింది. అనంతరం సర్పంచులు తమ గ్రామాల్లో ఉన్న తాగునీరు, మురుగు కాలువలు, సీసీ రోడ్లు, బస్సు సౌకర్యం తదితర సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేశామని, ప్రస్తుతం వ్యవసాయ విద్యుత్‌ను 10 గంటలకు పరిమితం చేయడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోజుకు కనీసం 14 నుంచి 16 గంటల వ్యవసాయ విద్యుత్ అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చే సమావేశం నాటికి సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిర్లక్ష్యం ప్రదర్శిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సింగూరు నుంచి నీటి సరఫరా లేకపోయినా గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన పంపుల ద్వారా గోదావరి జలాలు శివంపేట మండలానికి అందుతున్నాయని, తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. సికింద్లాపూర్, పోతులబోగుడ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని, శివ్వంపేట జూనియర్ కళాశాలకు ప్రత్యేక భవనం మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి లేఖ పంపినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా మండలంలోని ప్రతి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆదర్శ ప్రజాప్రతినిధులుగా నిలవాలని సూచించారు. అంతకుముందు ఆయిల్ పామ్ సాగు అవకాశాలపై ఆయిల్ పామ్ కంపెనీ డైరెక్టర్ శ్రీ రంగనాయక్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, డివిజనల్ పంచాయతీ అధికారి సురేష్‌బాబు, తహసీల్దార్ కమలాద్రి, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, వివిధ శాఖల అధికారులు, మండలంలోని సర్పంచులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన కల్గి ఉండాలి

- డిఆర్‌వో అంబదాస్ రాజేశ్వర్





**మెదక్ బ్యూరో, ఆగస్టు 5 (జనంసాక్షి):** భూ భారతి చట్టంపై అవగాహన కల్గి ఉండాలని డిఆర్‌వో అంబాదాస్ రాజేశ్వర్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. బుధవారం కలెక్టర్‌లోని మీటింగ్ హాల్లో రెవెన్యూ సిబ్బందికి ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌వో అంబాదాస్ రాజేశ్వర్ మాట్లాడుతూ.. రెవెన్యూలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్లు కీలకంగా విధులు నిర్వహించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం భూ రికార్డుల నిర్వహణను మెరుగుపరచడానికి, పాత వ్యవస్థలోని లోపాలను సరిదిద్దడానికి తీసుకువచ్చిన సమగ్ర నూతన రెవెన్యూ భూ హక్కుల చట్టమే భూ భారతి చట్టం అన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవో ఉమాదేవికి శుభాకాంక్షలు తెలిపిన ఫీల్డ్ అసిస్టెంట్లు



**కోహిర్, ఆగస్టు 5 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల నూతన మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఉమాదేవిని మండల ఫీల్డ్ అసిస్టెంట్లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మండలంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో పూర్తి సహకారం అందిస్తామని ఫీల్డ్ అసిస్టెంట్లు హామీ ఇచ్చారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో ఉమాదేవి సూచించారు. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొని నూతన ఎంపీడీవోకు అభినందనలు తెలియజేశారు.

# పారిశ్రామిక శిక్షణా సంస్థల్లో రెండో విడత ప్రత్యక్ష ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం

- **ఈ నెల ఐదు నుంచి పదిహేను వరకు ప్రవేశాల ప్రక్రియ**
- **ఎనిమిదో లేదా పదో తరగతి ఉత్తీర్ణులకు అవకాశం**
- **మెరిట్ ఆధారంగా రోజువారీగా సీట్ల కేటాయింపు**



**మెదక్, ఆగస్టు 5 (జనంసాక్షి):** విద్యా సంవత్సరం రెండు వేల ఇరవై ఆరు-ఇరవై ఏడు కోసం మెదక్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పారిశ్రామిక శిక్షణా సంస్థల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి రెండో విడత ప్రత్యక్ష ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు జిల్లా కన్వీనర్, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ గుమ్మకొండ శ్రీనివాస్ తెలిపారు. ఎనిమిదో లేదా పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ప్రవేశాలకు అర్హులని, ఈ నెల ఐదు నుంచి పదిహేను వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు కనీసం పద్నాలుగు సంవత్సరాల వయస్సు పూర్తి చేసి ఉండాలని, గరిష్ఠ వయోపరిమితి లేదని వివరించారు.

మొదటి విడతలో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, ఒరిజినల్ ధ్రువపత్రాలు, దరఖాస్తు ప్రతితో నేరుగా సంబంధిత కళాశాలకు హాజరు కావాలని సూచించారు. ప్రతిరోజూ ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించి, మెరిట్ ఆధారంగా సీట్లను కేటాయిస్తామని తెలిపారు. ఖాళీ సీట్ల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో నిరంతరం నవీకరిస్తామని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ గుమ్మకొండ శ్రీనివాస్ కోరారు.

# పాలెంలోని డా. బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు ఈ నెల 7వ తేదీ చివరి గడువు

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 5(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో కొనసాగుతున్న డా. బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ (సెంటర్ కోడ్: 241) ద్వారా 2026-27 విద్యా సంవత్సరానికి నిర్వహిస్తున్న డిగ్రీ ప్రవేశాలకు ఈ నెల 7వ తేదీ చివరి గడువు అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాములు, స్టడీ సెంటర్ సమన్వయకర్త డాక్టర్ వర్కాల శ్రీనివాసులు బుధవారం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బి.ఏ., బి.కాం., బి.ఎస్సి. డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అందిస్తున్న ఈ కోర్సులు రెగ్యులర్ డిగ్రీతో సమాన గుర్తింపు కలిగి ఉండటంతో విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించే మంచి అవకాశంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఉద్యోగులు, గృహిణులు, వివిధ కారణాలతో మధ్యలో చదువును నిలిపివేసిన వారు, ఉద్యోగంతో పాటు డిగ్రీ పూర్తి చేయాలనుకునే వారు, అలాగే ఉన్నత విద్యను కొనసాగించాలని ఆశించే ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యతో పాటు ఉపాధిని కొనసాగించాలనుకునే వారికి ఓపెన్ యూనివర్సిటీ విధానం ఎంతో అనుకూలంగా ఉంటుందని వివరించారు.

ప్రవేశాల కోసం 10వ తరగతి మెమో, ఇంటర్మీడియట్ లేదా ఐటీఐ మెమో, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. కోర్సుల వివరాలు, అర్హతలు, ప్రవేశ విధానం, ఫీజు నిర్మాణం మరియు ఇతర పూర్తి సమాచారం కోసం స్టడీ సెంటర్ సమన్వయకర్త డాక్టర్



వర్కాల శ్రీనివాసులును 7780340678 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే పాలెంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉన్న అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌ను నేరుగా సంప్రదించి ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకొని వెంటనే నమోదు చేసుకోవాలని అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలి

- మండల ప్రత్యేక అధికారి యాదయ్య




**టేక్మాల్, ఆగస్టు 5 (జనంసాక్షి):** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి అధ్యక్షతన బుధవారం మండల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు తమ గ్రామాల్లో ఉన్న వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని సంబంధిత అధికారులు హామీ ఇచ్చారు.ప్రత్యేక అధికారి యాదయ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలని సూచించారు.గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని తెలిపారు.తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించాలని సూచించారు.గ్రామాల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణకు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తహసిల్దార్ తులసీరామ్, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్లు పాల్గొన్నారు.

### పాఠశాలను ఆకస్మికంగా

# తనిఖీ చేసిన ఎంఈవో జాకీర్ హుస్సేన్



**కోహీర్, ఆగస్టు 5 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని బడంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి (ఎంఈవో) మహమ్మద్ జాకీర్ హుస్సేన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు నమోదులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు, పాఠశాల నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంఈవో, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే ప్రతిరోజూ విద్యార్థులకు నాణ్యమైన, వేడి భోజనం అందించాలని ఆదేశించారు. భోజనం తయారీలో పరిశుభ్రత పాటించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగించాలని సూచించారు.

విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రాథమిక స్థాయిలోనే భాషా, గణిత నైపుణ్యాలను పెంపొందించేలా బోధన కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈ తనిఖీలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా పోరాటం చేస్తాం

- జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్
- భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మెదక్ జిల్లా నూతన కార్యవర్గం ప్రకటింపు



**మెదక్ బ్యూరో, ఆగస్టు 5 (జనంసాక్షి):** రైతుల కోసం, రైతుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లవేళలా పోరాడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే

భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఘనంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా బి. కొండ రాములు, పోతుల చైతన్య, ఎలకతోర్తి దుర్గయ్య, ఎన్న లింగారెడ్డి, గొల్ల రాజు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మెంగర్తి రంగయ్యలను నియమించారు. జిల్లా ప్రధాన కార్యదర్శులుగా పాపన్నగారి ఏసీ రెడ్డి, సర్పంచ్ ఆకుల రమేష్, జనార్ధన్‌లకు బాధ్యతలు అప్పగించారు. జిల్లా కార్యదర్శులుగా కటికే కార్తీక్, పరికి నాగులు, గొల్ల గోపాల్, దుర్గా గౌడ్, కుక్కల వెంకట్, కమ్మరి వెంకటేశంలను నియమించారు. జిల్లా కోశాధికారిగా సుదర్శన్, జిల్లా అధికార ప్రతినిధిగా పోలీస్ దేవేందర్‌ను నియమించగా, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కుస్తీ శంకర్, లింగాల సూర్య, బాబు, మల్లంపేట చంద్రయ్య, మల్లేశం యాదవ్, సక్రు నాయక్, మన్నె అశోక్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డిలకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, నూతనంగా ఎన్నికైన కిసాన్ మోర్చా జిల్లా కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు గడ్డం కాశీనాథ్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, మాజీ ప్రధాన కార్యదర్శి ఎం.ఎల్.ఎన్. రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సర్పంచ్ బాలరాజు, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఖిచ్చి గ్యాన్ సింగ్, జిల్లా నాయకుడు సిద్ధిరాములు, వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచ్ బెండె వీణ శ్రీనివాస్, హరీశ్, మండల ప్రధాన కార్యదర్శులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆగస్టు 10న జైల్ భరోలో పంచాయతీ కార్మికుల భాగస్వామ్యం

- కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపునకు సంపూర్ణ మద్దతు
- కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పోరాటం తప్పదని చిట్యాల కనకయ్య వెల్లడి
- ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం

**నంగునూరు, ఆగస్టు 5 (జనంసాక్షి):** కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొంటారని ఆ సంఘం జిల్లా కోశాధికారి చిట్యాల కనకయ్య తెలిపారు. బుధవారం నంగునూరు ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక విధానాల కారణంగా కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాలకు తీవ్ర విఘాతం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. గతంలో అమలులో ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్త కార్మిక నియమావళిని అమలు చేయడం వల్ల పని భారం పెరగడమే కాకుండా ఉద్యోగుల హక్కులు బలహీనపడే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో తీసుకొస్తున్న మార్పులు గ్రామీణ కార్మికుల ఉపాధిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని, నూతన విద్యా విధానం ప్రభుత్వ విద్యను బలహీనపరిచి విద్యారంగాన్ని ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తోందని అన్నారు. విద్యుత్ రంగంలో తీసుకొస్తున్న మార్పుల వల్ల వినియోగ దారులపై అదనపు భారం పడుతుందని, రైతులు



గిట్టుబాటు ధరలు, ఇతర సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ఈ సమస్యల పరిష్కారంతో పాటు కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటాలని కోరారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ముందస్తు సమాచారం అందజేసినట్లు జిల్లా కోశాధికారి చిట్యాల కనకయ్య తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి టౌన్ అధ్యక్షుడిగా కత్తి రమేష్



**బెజ్జంకి, ఆగస్టు 5, (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా బెజ్జంకి మండలంలో గ్రామస్థాయి నూతన కమిటీల ఏర్పాటు కార్యక్రమాన్ని నర్మదా ఫంక్షన్ హాల్లో బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బెజ్జంకి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కత్తి రమేష్‌ను నియమించినట్లు లింగాల శ్రీనివాస్ ప్రకటించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ నూతనంగా నియమితులైన గ్రామశాఖ అధ్యక్షులు పార్టీ బలోపేతమే లక్ష్యంగా నిరంతరం కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా నియమితులైన గ్రామశాఖ అధ్యక్షులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అక్కరవేణి పోచయ్య, మాజీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పర్ష సంతోష్, రావుల నర్సయ్య, జెల్ల ప్రభాకర్, ఆయిలేని శ్రీనివాస్ రెడ్డి, బండి వేణు, నర్సింగరావు, బోనాగం రమేష్, ఎస్కిల్ ఐలయ్య, ఎలిగే సతీష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్రావుల సందీప్, నారాయణ రెడ్డి, బోనగిరి చంద్రం, గుండని ఎల్లయ్య, ఉపేందర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌతాపూర్ విద్యుత్ సమస్యలపై ఏఈకి వినతి



**బాలానగర్ ఆగస్టు, 05 (జనంసాక్షి):** బాలానగర్ మండలంలోని గౌతాపూర్ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం గ్రామ సర్పంచ్ తాళ్ల ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ శాఖ బాలానగర్ ఏఈ చంద్రశేఖర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో ఇండ్లపై నుంచి వెళ్లే విద్యుత్ వైర్లను తొలగించి ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ స్తంభాలు లేని ప్రాంతాల్లో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని, కొత్తగా నిర్మిస్తున్న మహిళా సమైక్య భవనం పై నుంచి వెళ్లే విద్యుత్ లైన్లను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి గ్రామ ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా కల్పించాలని ఏఈని కోరారు. సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గ్రామ సర్పంచ్ తాళ్ల ప్రకాష్ గౌడ్, ఉప సర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యులు నరేష్ యాదవ్, ప్రదీప్ పాల్గొన్నారు.

# ఎట్టకేలకు వీధి కుక్కల పట్టివేత ప్రారంభం

**మక్తల్, ఆగస్టు 5 (జనంసాక్షి):** మక్తల్ మున్సిపల్ కేంద్రంలో చాలా కాలంగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వీధి కుక్కల పట్టివేత కార్యక్రమం ఎట్టకేలకు ప్రారంభమైంది. వీధి కుక్కల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, వాటిని తరలించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పాలకవర్గం చర్యలు చేపట్టింది.

గత నెల 29న ఒకే రోజు పది మందికి పైగా వీధి కుక్కల దాడిలో గాయపడటంతో పట్టణంలో ఆందోళన నెలకొంది. ప్రజల నుంచి వచ్చిన తీవ్ర ఒత్తిడితో మున్సిపల్ పాలకవర్గం స్పందించి, సూర్యాపేట నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించింది. బుధవారం పట్టణంలో వీధి కుక్కల పట్టివేత కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ పట్టివేత కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు, పాలకవర్గ సభ్యులు స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు.



పట్టణంలోని ప్రధాన రహదారులు, వివిధ కాలనీల్లో దాదాపు 200కు పైగా వీధి కుక్కలు సంచరిస్తూ ప్రజలపై దాడులకు తెగబడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడినప్పుడు కుక్కల పట్టివేత చేపట్టినప్పటికీ, తాత్కాలికంగా సమస్య తగ్గి మళ్లీ వాటి సంఖ్య పెరగడంతో సమస్య పునరావృతమైందని పేర్కొంటున్నారు.

ప్రస్తుతం ప్రత్యేక బృందం ప్రతిరోజూ వీధి కుక్కలను పట్టుకుని తరలిస్తోందని, పట్టణంలో సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస హన్మంతు తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వీధి కుక్కల





సమస్యను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి. అమరేందర్ రెడ్డి, వాకిటి హన్మంతు, నీలా గౌడ్, మున్సిపల్ సిబ్బం ఎట్టకేలకు వీధి కుక్కల పట్టివేత ప్రారంభంది తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 6 నుంచి
# ఫార్మర్ ఐడీతోనే ఎరువుల విక్రయాలు

• మండల వ్యవసాయ అధికారి దీపిక



**నర్సాపూర్, ఆగస్టు 5(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సెంట్రల్ ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఆగస్టు 6 నుంచి ఎరువుల పంపిణీ చేపట్టనున్నట్లు బుధవారం మండల వ్యవసాయ అధికారిణి ఎం. దీపిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ తదితర ఎరువులను రైతు గుర్తింపు కార్డు ద్వారా పొందిన ఫార్మర్ ఐడీ ఆధారంగానే పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎరువుల బుకింగ్‌కు ఫార్మర్ ఐడీ తప్పనిసరి కావడంతో, ఇప్పటివరకు రైతు గుర్తింపు కార్డు నమోదు చేయించుకోని రైతులు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు కోసం మండల వ్యవసాయ కార్యాలయంలోని వ్యవసాయ విస్తరణ అధికారిని లేదా సమీప మీసేవ కేంద్రాలను సంప్రదించాలని ఆమె తెలిపారు.

# ఆరూరులో ఘనంగా పోచమ్మ బోనాలు



**సదాశివపేట ఆగస్టు 5(జనంసాక్షి):** మండలంలోని ఆరూరు గ్రామంలో పోచమ్మ తల్లికి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి హాజరై అమ్మవారి బోనం ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జోగిని సాయిప్రియ శివశక్తుల అవతారంతో భక్తులను ఆకట్టుకున్నారు.
కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడిల రామ్‌రెడ్డి, సర్పంచ్ నాయికోటి లావణ్య మధు, ఉపసర్పంచ్ విట్టల్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీపల్లిలో
# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**కోహెడ, ఆగస్టు 05(జనంసాక్షి):** మండలంలోని చెంచల్ చెరువుపల్లి గ్రామంలో బుధవారం రెండవ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ తిమ్మాపురం సంపత్ హాజరై మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు అందించాలని, తల్లి పాలలోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన పాలు ఉంటాయని ఆయన అన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు అందించాలని ఆయన సూచించారు. ముర్రుపాలతోనే అత్యధిక రోగ నిరోధక శక్తి ఉంటుందని, సహజ సిద్ధమైన రోగనిరోధక శక్తి ఇస్తుందని అనేక వ్యాధుల నుండి రక్షిస్తుందని ఆయన అన్నారు. తప్పకుండా తొలి రెండు సంవత్సరాల కాలం తల్లిపాలు అందించాలని అన్నారు. తద్వారా బిడ్డకు ఎలాంటి అనారోగ్యం రాకుండా కాపాడుకోవచ్చని ఆయన సూచించారు. ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త సరళ, పిల్లల తల్లిదండ్రులు, ఆయా, అశోక్, శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులను వృద్ధిలోకి తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ కే.హైమావతి**





**సిద్దిపేట, ఆగస్టు 5(జనంసాక్షి):** బుధవారం సిద్దిపేట పట్టణంలో టిటిసి భవనంలోని సమావేశ మందిరంలో ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, హై స్కూల్ హెడ్మాస్టర్లు, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్ళు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి విద్యాశాఖ పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ అత్యంత ముఖ్యమైనదని రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే ఉంచుకొని పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరిగి మంచి ఫలితాలను తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ లక్ష్యానికి అనుగుణంగా జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేసి నిర్లక్ష్యం వీడి ఎన్రోల్మెంట్ పెంచాలని అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ జెడ్పీ హైస్కూల్లో ప్రవేశానికి పోటీ ఎందుకు ఉందని ?, ఇదే సిద్దిపేటలోని ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హై స్కూల్లో ఎన్రోల్మెంట్ ఎందుకు సరిగా లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు అన్ని సక్రమంగా ఉన్నా కూడా ఉపాధ్యాయుల పనితీరు సరిగా లేకపోవడం, నమ్మకం లేకపోవడంతో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూనే ప్రైవేట్ స్కూళ్లలో కూడా పనిచేస్తున్నారని అటువంటి వారిని గుర్తించి విధుల్లో నుంచి తొలగించాలని డిఈఓ కు సూచించారు. టీచర్లు ఎంతమంది రోజు విధులకు హాజరవుతున్నారో ముఖ గుర్తింపు హాజరు వివరాలను సాయంత్రంలోగా అందించాలని అన్నారు. వారితోపాటు సిఆర్పి ల వివరాలను కూడా అందించాలని అన్నారు. ఇప్పటికే పాఠశాలలు పునః ప్రారంభమై ఒకటిన్నర నెలలు కలుస్తున్న రెండు, మూడు లెసన్స్ కూడా పూర్తి కాలేదని అన్నారు. ఒకటి, రెండు, మూడో తరగతి విద్యార్థులకు కచ్చితంగా చదవడం, రావడం రావాలని అన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి స్కూల్ వారీగా పూర్తి సమాచారం తన వద్ద ఉందని ఇప్పటికైనా ప్రవర్తన మార్చుకొని విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యార్థుల ఆధార్ అప్డేట్ రేపటి లోగా పూర్తి చేయాలని అన్నారు. మధ్యలో బడి మానేసిన విద్యార్థుల ఇండ్లకు వెళ్లి మళ్లీ అడ్మిషన్ చేయించాలని అన్నారు. ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ ను, విద్యాబోధనను, మధ్యాహ్న భోజనం ను పర్యవేక్షించాలని డిఇఓ ను ఆదేశించారు. స్కూల్ ఆవరణలో ఉపాధ్యాయుల మధ్య సహృదాృవ వాతావరణం ఉండాలని, సమన్వయంతో పాఠశాలలో ఉన్న వనరులతో విద్యార్థులకు ఉత్తమ బోధన చేయాలని అన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ఎక్కువ ఫోకస్ పెట్టి అదనపు సమయం కేటాయించాలని అన్నారు. ఉపాధ్యాయుల మధ్య పని విభజన ఉండాలని మధ్యాహ్న భోజన ప్రక్రియను ప్రతినెల ఒక ఉపాధ్యాయుడు పర్యవేక్షించాలని, మెనూ ప్రకారం కచ్చితంగా నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలని అన్నారు. శరీరక కసరత్తుతోనే మానసికంగా కూడా విద్యార్థులు చురుగ్గా తయారవుతారని, విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు, యోగ, ధ్యానంపై ఫోకస్ పెట్టాలని, ప్రతిరోజు పిఈటిలు, యోగ ఉపాధ్యాయులు క్రీడలు, యోగ, ధ్యానం అభ్యసన చేయించాలని, పీఈటీలు అందుబాటు లేకుంటే ఉపాధ్యాయులు ఆడించాలని అన్నారు. ఈనెల 15వ తారీకు వరకు యూనిఫార్మ్ వస్త్రాయని వాటిని విద్యార్థులకు అందించాలని అన్నారు. అలాగే టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ కూడా అందరికీ అందాయో లేదో చూసుకోవాలన్నారు. విద్యార్థుల కేంద్రంగా విద్య భోజనం చేసి ప్రతి ఒక్కరు పాస్ అయ్యేలా చూడాలని అదేవిధంగా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలని అన్నారు. విద్యా రంగానికి సంబంధించిన అన్ని ఇండికేటర్స్ పెంచుతూ విద్యారంగంలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా విద్యాబోధన చేయాలని, ప్రతి మండలానికి ఒక పాఠశాలను ఇందిరానగర్ జడ్పీ స్కూల్ లాగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, ఏఎంఓ రామస్వామి, మండల విద్యాశాఖ అధికారులు, గెజిటెడ్ హెచ్ఎంలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్ళు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటైజేషన్‌లో పొరపాట్లను వెంటనే సరిదిద్దాలి

• రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ



**జడ్చర్ల, ఆగస్టు 5 (జనంసాక్షి):** ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియలో ఏవైనా పొరపాట్లు, వ్యత్యాసాలు గుర్తించినట్లయితే వాటిని వెంటనే సరిదిద్దాలని సంబంధిత ఏఈఆర్‌ఓలను రెవెన్యూ అదనపు కలెక్టర్, జడ్చర్ల శాసనసభ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి జె.ఎల్.బి. హరిప్రియ ఆదేశించారు. బుధవారం జడ్చర్ల తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అదనపు కలెక్టర్, 75--జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి జె.ఎల్.బి. హరిప్రియ ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఓటరు జాబితా సవరణ, డిజిటైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తదితర కీలక అంశాలపై చర్చించారు. సమావేశంలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ వంద శాతం పూర్తయినట్లు ఈఆర్వో రాజకీయ పార్టీల ప్రతినిధులకు వెల్లడించారు. సమావేశంలో భాగంగా ఏఎస్‌డీ జాబితాలతో పాటు, సేకరించలేని ఎన్యూమరేషన్ ఫారాల జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించి, ఇందుకు సంబంధించిన విధానం, లక్ష్యాలు, మార్గదర్శకాలను వివరించారు. జడ్చర్ల, మిడ్జిల్, రాజాపూర్, బాలానగర్, నవాబ్‌పేట్ మండలాల తహసీల్దార్లు, ఏఈఆర్‌ఓలు, జడ్చర్ల మున్సిపాలిటీ కమిషనర్, జడ్చర్ల అదనపు తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, 75-జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ తదితరులు హాజరయ్యారు.

## సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన



**రాజాపూర్, ఆగస్టు 5(జనంసాక్షి):** మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాల వలన ఎలా మోసం జరుగుతుందని, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో జడ్చర్ల రూరల్ సిఐ మహేష్ విద్యార్థినులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామకృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, ఎస్సై రాజాశేఖర్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ ఓ లక్ష్మీబాయి, ఉపాధ్యాయురాల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోనేల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి




**ఆత్మకూర్, ఆగస్టు 5 (జనంసాక్షి):** విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సైదులు అన్నారు బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఫస్ట్ ఇయర్ 220, సెకండ్ ఇయర్ 216 విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి, తల్లిదండ్రులు, కళాశాల, గ్రామం పేరు తీసుకుని రావాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు,

# నేటి నుండి ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు

• **జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్**

**సంగారెడ్డి, బ్యూరో, ఆగస్టు 05(జనంసాక్షి):** ఎరువుల పంపిణీలో నూతన అధ్యాయం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఈ నెల 6 నుండి ఎఫ్ ఎఫ్ ఎస్ వ్యవస్థ అమలవుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులను సకాలంలో, పారదర్శకంగా అందించడంతో పాటు ఎరువుల పంపిణీ వ్యవస్థను పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఎఫ్ ఎఫ్ ఎస్ అనే నూతన డిజిటల్ ప్లాట్‌ఫారమ్ (యాప్)ను దేశవ్యాప్తంగా అమలు చేస్తోందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా ఎరువుల కొనుగోలు, పంపిణీ, నిల్వలు, సబ్సిడీ, విక్రయాల పర్యవేక్షణ తదితర ప్రక్రియలన్నీ ఒకే వేదికపై నిర్వహించబడనున్నాయని తెలిపారు.

ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో అమలులో ఉన్న యూరియా బుకింగ్ యాప్ ద్వారా ప్రధానంగా యూరియా విక్రయాలు మాత్రమే నమోదు చేయబడేవి. ప్రస్తుతం ప్రవేశపెట్టిన ఎఫ్ ఎఫ్ వ్యవస్థలో యూరియా, డీఏపీ , ఎంఓపీ, ఎస్ పి కె కాంప్లెక్స్ ఎరువులు సహా అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలు ఈ డిజిటల్ వ్యవస్థ ద్వారా నిర్వహించబడతాయని తెలిపారు.

**ఎఫ్ ఎఫ్ ఎస్ వ్యవస్థ లక్ష్యాలు....**

1.ఎరువుల పంపిణీలో సంపూర్ణ పారదర్శకతను తీసుకురావడం.
2.రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడడం.
3.ఎరువుల నిల్వలు, విక్రయాలు, సబ్సిడీ ప్రక్రియలను పర్యవేక్షించడం.
4.ఎరువుల దుర్వినియోగం, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ను నియంత్రించడం.
5.కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ సరైన లబ్ధిదారులకు చేరేలా చూడడం.
6.డిజిటల్ రికార్డుల ద్వారా బాధ్యతాయుతమైన పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేయడం.

**రైతులు ఎరువులు పొందే విధానం...**

రైతులు ముందుగా తమ మొబైల్ నంబర్ మరియు అవసరమైన వివరాలతో ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ లో నమోదు చేసుకోవాలి. అనంతరం సాగు పంట, విస్తీర్ణం, అవసరమైన ఎరువుల వివరాలను నమోదు చేసి సమీపంలోని ఎరువుల డీలరు ఎంపిక చేసుకోవాలి. అనంతరం ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ రైతుకు ప్రత్యేక క్యూఆర్ కోడ్ను రూపొందిస్తుంది. రైతు ఎంపిక చేసిన డీలర్ వద్దకు వెళ్లి ఆ క్యూఆర్ కోడ్ ను చూపించాలి. డీలర్ ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ లేదా పి ఓ ఎస్ పరికరం ద్వారా క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసిన తర్వాత రైతు వివరాలు, ఎరువుల వివరాలు ధృవీకరించబడతాయి. అనంతరం రైతుకు ఎరువులు అందజేయబడతాయి. విక్రయం పూర్తయిన వెంటనే ఆ సమాచారం కేంద్ర ఎఫ్ ఎఫ్ ఎస్ సర్వర్లో నమోదు అవుతుంది. దీంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎరువుల పంపిణీని రియల్టైమ్లో పర్యవేక్షించగలుగుతాయి.

**రైతులకు కలిగే ప్రయోజనాలు...**

1.ఎరువుల కోసం అనవసరంగా వేచి ఉండాల్సిన అవసరం తగ్గుతుంది.
2.పారదర్శకమైన పంపిణీ వ్యవస్థ ద్వారా సరైన రైతుకు సరైన ఎరువు అందుతుంది.
3.ఎరువుల లభ్యతపై స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉంటుంది.
4.సబ్సిడీ ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా జరుగుతుంది.

రైతులు ఎలాంటి అపోహలు లేదా సందేహాలకు గురికాకుండా ఎఫ్ ఎఫ్ ఎస్ వ్యవస్థకు సహకరించి ఎరువులు కొనుగోలు చేయాలని కోరారు. ఎఫ్ ఎఫ్ ఎస్ నమోదు, క్యూఆర్ కోడ్, ఎరువుల కొనుగోలు విధానం లేదా ఇతర వివరాలపై ఏవైనా సందేహాలు ఉంటే, తమ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఓ) సంప్రదించాలని తెలిపారు.

**జిల్లాలో 5509 మెట్రిక్ టన్నుల యూరియా నిలువ...**

ప్రస్తుతం జిల్లాలో రైతుల అవసరాలకు అనుగుణంగా సుమారు 5509 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అవసరమైన మేరకు మాత్రమే ఎరువులను కొనుగోలు చేసి వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ సూచిస్తుంది అని తెలిపారు.

# కేజీబీవీ పుల్కల్‌ను తనిఖీ చేసిన డీఈవో




**పుల్కల్,ఆగస్టు 5(జనంసాక్షి):** జిల్లా విద్యాశాఖాధికారి రోహిణి బుధవారం పుల్కల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను సందర్శించి పాఠశాల నిర్వహణను పరిశీలించారు.తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థినులతో మాట్లాడి వారి అభ్యాస స్థాయిలు, హాజరు,విద్యాబోధన తీరు పై ఆరా తీశారు.అలాగే పాఠశాలలో పరిశుభ్రత,మధ్యాహ్న భోజన నిర్వహణ,తాగునీరు, మరుగుదొడ్లు,ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, సిబ్బందితో సమావేశమై విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థిని చదువులో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని,ప్రభుత్వ విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రత్యేక అధికారి ఇందిర, ఉపాధ్యాయులు, సిబ్బందిని జిల్లా విద్యాశాఖాధికారి అభినందించారు. అనంతరం ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ, సిఆర్పిలు డీఈఓను సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీఈవో వెంట మండల విద్యాశాఖ అధికారి శంకర్,సీఆర్పీలు ఉన్నారు.

## రామచంద్రాపురం

# సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**రామచంద్రాపురం, ఆగస్టు 5(జనంసాక్షి):** రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ సమీపంలోని శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో ఆషాఢమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ గారు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులతో మాట్లాడిన ఆమె మాజీ రానున్న శ్రావణమాస బోనాల ఉత్సవాలకు అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆషాఢమాసంలో నిర్వహించే బోనాలు, శ్రావణమాసంలో జరిగే బోనాల సందర్భంగా డివిజన్‌లోని అన్ని ఆలయాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాల నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

# సైబర్ మోసానికి గురైతే 1930కు ఫోన్ చేయండి: ఎస్ఐ గంగరాజు



**తూప్రాన్, ఆగస్టు 5(జనంసాక్షి):** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సైబర్ మోసానికి గురైతే వెంటనే 19 30 నెంబర్ కు ఫోన్ చేసి తెలుపాలని తూప్రాన్ ఎస్ఐ గంగరాజు తెలిపారు. సైబర్ జాగృతి దివస్ సందర్భంగా మండలంలోని గజ్‌పూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ లింకులు, నకిలీ ఉద్యోగాలు పెట్టుబడి ఆఫర్లు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డులను ఎవరికీ తెలియజేయరాదని వివరించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, లింకులను నమ్మరాదని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్లో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు సైబర్ భద్రతపై అప్రమత్తంగా ఉండి, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ఈ విషయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగీత రాజు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

• **ఎమ్మెల్యే - కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**వెల్దండ ఆగస్టు 05 (జనంసాక్షి):** కల్వకుర్తి పేదల సొంత ఇంటి కలను నెరవేర్చిన ఘనత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని పలుగుతండ గ్రామంలో బుధవారం పలు ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇల్లు లేని పేదల బాధను అర్థం చేసుకొని ప్రజా ప్రభుత్వం ప్రభుత్వం నియోజకవర్గానికి మొదటి విడతలో సుమారుగా 3500 ఇల్లు కేటాయించామని, రెండో విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని,పూరి గుడిసెలు ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇన్ని ఇండ్లు ఇచ్చిన చరిత్ర లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ నియంత్రణ కమిటీ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్, డిసిసి అధ్యక్షులు డీసీసీ ఉపాధ్యక్షులు భూపతి రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి మోతిలాల్ నాయక్, డీసీసీ కార్యదర్శి శంకర్ నాయక్, హౌసింగ్ ఏఈ పల్లవి, సర్పంచ్ రమేష్ నాయక్, ఉప సర్పంచ్ అనిత పంతు నాయక్, ఎమ్మార్వో కార్తీక్ కుమార్, ఎంపీడీవో సులోచన, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పర్వత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,మొక్తాల రమేష్ , గోపాల్ నాయక్,వివిధ గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# అల్లాదుర్గంలో మండల సమీక్ష సమావేశం



**అల్లాదుర్గం, ఆగస్టు 5(జనంసాక్షి):** అల్లాదుర్గం మండల స్థాయి సమీక్ష సమావేశం బుధవారం అల్లాదుర్గం మండల సమైక్య కార్యాలయంలో జిల్లా కోఆపరేటివ్ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా పలు శాఖల పనితీరుపై పలు గ్రామాల సర్పంచులు అధికారులకు వివరించారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో 800 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, పార్ట్ బి లో ఉండడం వల్ల రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలు అందడం లేదని తెలిపారు.

దీనికి తాసిల్దార్ మల్లయ్య వివరణ ఇస్తూ ప్రభుత్వం సమగ్ర రి సర్వే చేపట్టిందని అందులో భాగంగా అర్హులైన రైతులకు న్యాయం చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే అంగన్వాడీ సెంటర్ల పనితీరు అస్తవ్యస్తంగా ఉందని ప్రభుత్వం నుండి చిన్నారులకు అందించే సరుకులను అంగన్వాడి సిబ్బంది ఇండ్లలో పెట్టుకోవడం ఎంతవరకు న్యాయమని పలువురు సర్పంచులు సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అంగన్వాడి కేంద్రాల పనితీరు మెరుగుపడేలా.. చూడాలని పలువురు సర్పంచులు అధికారులకు విన్నవించారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలను తీర్చాలని పలువురు సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అప్పాజీపల్లి సమీపంలో విద్యుత్ స్తంభాలు పాతి రోజులు గడుస్తున్నతీగలు బిగించలేదని సర్పంచ్ రవి ఆరోపించారు.

గడి పెద్దాపూర్ గ్రామంలో.. పాత ఇనుప స్తంభాలు శిథిలావస్థలో ఉన్నాయని, వాటి స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ హరికృష్ణ కోరారు. సమస్య వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామని విద్యుత్ ఏఈ నవాజ్ బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి, సర్పంచులు నరసింహారెడ్డి, గోపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, కవిత, హరికృష్ణ, మన్యా నాయక్, శంకర్ నాయక్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో సురక్షా తిరంగా సైబర్

• సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చేర్యాల, ఆగస్టు 05 (జనంసాక్షి):** సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ బుధవారం రోజు చేర్యాల పట్టణంలో చేర్యాల సర్కిల్‌లోని పోలీసుల ఆధ్వర్యంలో సురక్షా తిరంగా సైబర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలో జాతీయ రహదారిపై వివిధ కళాశాలల విద్యార్థులతో సైబర్ నెరలపట్ల జాగ్రతగా ఉండేందుకు నినాదాలు చేయించిన అనంతరం వాసవి గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సైబర్ మోసాల తీరుతెన్నులను క్షుణ్ణంగా విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా వివరించారు. ఈ సందర్బంగా స్థానిక సీఐ రమేష్ నాయక్ మాట్లాడుతూ ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో ఎట్టిపరిస్థితుల్లో పంచుకోవద్దని, ఒకవేళ సైబర్ మోసాలకు గురైయితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ ర్యాలీలో చేర్యాల ఎస్ఐ అపూర్వ రెడ్డి, కొమురవెల్లి మహేష్, మద్దూరు ఎస్ఐ ఆశీఫ్, పోలీసు సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉంటూ అడ్డుకట్ట వేయాలి




**పాపన్నపేట, ఆగస్టు 5(జనంసాక్షి):** సైబర్ నేరాల ఉచ్చులో పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ అడ్డుకట్ట వేయాలని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. సురక్షా తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సైబర్ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. డిజిటల్ యుగంలో చరవాణి,అంతర్జాలం వినియోగం పెరిగిన వేళ నేరాలు కూడా కొత్త రూపాల్లో పెరుగుతున్నాయన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్,సందేశాలు నమ్మవద్దని,వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించరాదన్నారు. కేవైసీ అప్‌డేట్,రివార్డు పేర్లతో మోసాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. సైబర్ నేరానికి గురైన తరుణంలో తక్షణమే హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## విద్యతోనే భవిష్యత్తు.. పాఠశాలను పరిశీలించిన సర్పంచ్





**న్యాల్‌కల్, ఆగస్టు 05, (జనంసాక్షి):** భవిష్యత్తులో ఓ ఉన్నతమైన ప్రతిభ, పాఠవాలు పొందాలంటే విద్య ఎంతో కీలకమని, అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి అనేక సౌకర్యాలను కల్పిస్తుందని, సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని మెరుగైన విద్యను పొందాలని మండలంలోని హుసెల్లి గ్రామ సర్పంచ్ రేవంత్ కుమార్ పాఠశాలకు చెందిన చిన్నారులకు సూచించారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలిమ, గ్రామ పంచాయతీ కార్యదర్శి గోళయ్య స్వామితో కలిసి పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థునులకు అందుతున్న పలు సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు, తరగతి గదులు, శౌచలాయాలు, వంటగది, పాఠశాల ఆవరణను పరిశీలించారు. విద్యార్థునులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల సుల్తాన్పూర్‌లో ఓరియంటేషన్ కార్యక్రమం

• బీటెక్ తొలి సంవత్సరం విద్యార్థులకు విద్యా విధానం అవకాశాలపై అవగాహన




**చౌట్కూర్, ఆగస్టు 05 (జనంసాక్షి):** జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సుల్తాన్‌పూర్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం బుధవారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధికారులు విద్యార్థులకు విద్యా విధానం, కళాశాల నియమ నిబంధనలు, అకాడమిక్ కార్యకలాపాలు, ఆధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయం, హాస్టల్ సౌకర్యాలు, ప్లేస్‌మెంట్ అవకాశాలు, పరిశోధన, ఇన్నోవేషన్, స్టార్టప్‌ల ప్రోత్సాహం, విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి చేపట్టే కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి ఎన్, ఐఏఎస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, సామాజిక బాధ్యతతో విద్యను అభ్యసించి దేశాభివృద్ధికి తోడ్పడే సమర్థ ఇంజినీర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. సంగారెడ్డి జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్ మాట్లాడుతూ సాంకేతిక విద్యతో పాటు నైతిక విలువలు, సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని, బాధ్యతాయుత పౌరులుగా సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. జేఎన్‌టీయూహెచ్ రెక్టర్ డా. ఆర్. దామోదరం మాట్లాడుతూ విశ్వవిద్యాలయం కల్పిస్తున్న విద్యా, పరిశోధన అవకాశాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జేఎన్‌టీయూహెచ్ యూసీపీఎస్ ప్రిన్సిపాల్ డా.ఎం. సునీతా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అకాడమిక్ ప్రతిభతో పాటు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. విశ్వనాథ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అలాగే కళాశాలలో అందుబాటులో ఉన్న విద్యా వనరులు, పరిశోధన అవకాశాలు, ప్లేస్‌మెంట్ సదుపాయాలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. వై. రాఘవేందర్ రావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లిన యువకుని శవం వెలికితీత



**చిన్నశంకరంపేట, ఆగస్టు 5 (జనంసాక్షి):** ఈతకు వెళ్లి చెరువులో మునిగి మృతి చెందిన యువకుడి మృతదేహాన్ని ఒడ్డుకు ఈతగాళ్లు తీసుకొచ్చారని ఎస్ఐ శివానందం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలు: మంగళవారం గ్రామంలోని నలుగురు స్నేహితులు నల్ల సిద్ధిరాములు, ఉప్పరి రాజు, బీరప్ప ఎల్లం ఈ నలుగురు మంగళవారం సాయంత్రం అందరూ కలిసి గ్రామ శివారులోని కాశీం చెరువు వద్దకు వెళ్లారు. సిద్ధిరాములు ఉప్పల్ రాజు చెరువులో ఈత కొట్టడం పై బెట్టింగ్ వేసుకొని నీటిలోకి దిగారు. మిగతావారు గట్టుపై ఉన్నారు. చదువులో కొంత దూరం వెళ్ళగానే రాజుకు ఊపిరాడక తిరిగి ఒడ్డుకు వచ్చేశారు. సిద్ధిరాములు గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు రామయంపేట అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని గాలింపు చేపట్టాలని తెలిపారు. మృతిని భార్య రామవ్వ ఫిర్యాదు మేరకు పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆకునూరు రోడ్డు విస్తరణను నిరసిస్తూ బాధితుల ఆందోళన



**చేర్యాల, ఆగష్టు 05 (జనంసాక్షి):** చేర్యాల అంగడి బాజరు-ఆకునూరు రోడ్డు విస్తరణ పేరుతో స్థానిక రహదారి పక్కన ఉన్న నివాసాలను కూల్చివేసేందుకు జరుగుతున్న కుట్రలపై కాలని వాసులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పట్టణానికి ప్రత్యేకంగా బైపాస్ రోడ్డు అందుబాటులో ఉన్నప్పటికీ, కావాలనే కొందరు రాజకీయ నాయకులు కక్షపూరితంగానే ఈ చర్యలకు ఒడిగడుతున్నారని, ఇక్కడి బాధితులు దళితులు కావడంతో వారికి ఇండ్లు లేకుండా కావాలని చేస్తున్నారని దళిత సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధితులు మాట్లాడుతూ నిరుపేద దళితులమైన మేము గత 40 ఏళ్లుగా ఇక్కడే స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్నాము. స్థానిక నాయకులు మా ఓట్లతో గెలిచి పదవులు అనుభవిస్తూ, ఈరోజు మమ్మల్నే రోడ్డున పడేయాలని చూడటం దుర్మార్గం మా ఇండ్లను కాపాడుకునే వరకు పోరాటాన్ని ఆపేది లేదని తెలిపారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్లపై రాజకీయాలు మానుకోవాలి

• కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి



**పుల్కల్,ఆగస్టు 5 (జనంసాక్షి):** పుల్కల్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల విషయంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్,బీఆర్ఎస్ నాయకులు రాజకీయాలు చేయడం మానుకోవాలని పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి అన్నారు. మంత్రి దామోదర్ రాజ నర్సింహ దృష్టికి పుల్కల్ గ్రామస్తులు తీసుకెళ్లడంతో డబుల్ బెడ్‌రూం ఇళ్ల మరమ్మతులు చేపట్టేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారని తెలిపారు.ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు అర్హులైన పేదలకు ఇళ్లను కేటాయించకుండా కాలయాపన చేసిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఇప్పుడు లబ్ధిదారుల పేరుతో కపట ప్రేమ చూపించడం ఎందుకని ప్రశ్నించారు.గతంలో అసలైన అర్హులను పక్కనపెట్టి తమ పార్టీ కార్యకర్తల పేర్లతో జాబితాలు సిద్ధం చేశారని ఆరోపించారు.

మంత్రి ఆదేశాల మేరకు అధికారులు డబుల్ బెడ్ రూం ఇళ్లలో అవసరమైన మరమ్మతులు,మౌలిక సదుపాయాలను పరిశీలించి, నిజమైన లబ్ధిదారులను గుర్తించి జాబితా రూపొందించే ప్రక్రియ చేపట్టారని చెప్పారు.ఈ సమయంలో బీఆర్ఎస్ నాయకులు తమ కార్యకర్తలను రెచ్చగొట్టి ఇళ్లలోకి వెళ్లి ఉండాలని ప్రోత్సహించడం వల్ల మరమ్మతుల పనులకు ఆటంకం కలుగుతోందని విమర్శించారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులైన పేదలకు పారదర్శకంగా పంపిణీ చేయాలనే ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకోవడం సరికాదన్నారు.గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను రెచ్చగొట్టకుండా,మరమ్మతుల పనులు పూర్తయ్యేలా సహకరించాలని కోరారు. అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించి నిజమైన అర్హులను ఎంపిక చేసి,అన్ని సౌకర్యాలు పూర్తిచేసి డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేస్తారని మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి తెలియజేశారు.

## తల్లిపాలతోనే శిశువుకు సంపూర్ణ పోషణ



**తెలకపల్లి, ఆగస్టు 05, (జనంసాక్షి):** తల్లిపాలు శిశువుకు అత్యంత పరిపూర్ణమైన ఆహారమని, వాటిలోని పోషకాలు ఇన్ఫెక్షన్లు, డయేరియా, న్యూమోనియా, అలర్జీలు, ఊబకాయం, మధుమేహం వంటి వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని హెల్త్ సూపర్‌వైజర్ యశోద, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. అనంతరం రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం వల్ల పిల్లల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడుతుందని వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది కవిత, సందీప్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.100 కోట్లతో సంగారెడ్డి నియోజకవర్గంలో 83 కి.మీ. రోడ్ల అభివృద్ధి

• అధికారులతో సమీక్ష: నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి, ఆగస్టు 5 (జనంసాక్షి):** సంగారెడ్డి నియోజకవర్గంలో రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. ఈ నిధులతో మొత్తం 83 కిలోమీటర్ల మేర కొత్త రోడ్ల నిర్మాణం, పునరుద్ధరణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఇందులో ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో 29 కిలోమీటర్లు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా 54 కిలోమీటర్ల మేర రహదారులు అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో జగ్గారెడ్డి, నిర్మల సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. పనులను త్వరలోనే ప్రారంభించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాడైన రహదారులను కూడా పునరుద్ధరించడంలో నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో నిర్మించిన రహదారులనే ఇప్పటికీ ప్రజలు వినియోగిస్తున్నారని, మరమ్మతుల లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. నియోజకవర్గంలోని ప్రధాన రహదారులు, గ్రామాలు, మండల కేంద్రాలు, పట్టణాలను అనుసంధానించేలా రహదారుల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. సమావేశంలో కొత్తగా నిర్మించాల్సిన రహదారులతో పాటు గతంలో పూర్తయిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల అంశంపైనా చర్చించినట్లు చెప్పారు. పెండింగ్ బిల్లుల విడుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో మాట్లాడనున్నట్లు జగ్గారెడ్డి వెల్లడించారు.

**ఆర్ అండ్ బీ శాఖ ద్వారా చేపట్టనున్న ప్రధాన పనులు...**

జాతీయ రహదారి-65 నుంచి లక్డారం-బ్యాతోల్ మీదుగా ఇస్మాయిల్ ఖాన్‌పేట వరకు 6.20 కి.మీ., జాతీయ రహదారి-65 నుంచి పరివార్ దాబా మీదుగా ఇస్మాయిల్ ఖాన్‌పేట వరకు 6.50 కి.మీ., పెద్దాపూర్-అనంత్‌సాగర్ మార్గంలో తొగర్‌పల్లి, అలియాబాద్, కొండాపూర్, మారేపల్లి వరకు 16.



10 కి.మీ. రహదారుల అభివృద్ధి చేపట్టనున్నారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టనున్న పనులు జాతీయ రహదారి-65 నుంచి చిమ్మాపూర్ తండా వరకు, జేసీ బంగ్లా-రాజంపేట-మల్కాపూర్ ఎక్స్ రోడ్డు వరకు, సంగారెడ్డి-తాళ్లపల్లి, శంకర్‌పల్లి రోడ్డు-చేర్యాల, మామిడిపల్లి-తున్కిల తండా, ఎర్దనూరు-ఇస్మాయిల్ ఖాన్‌పేట, కలివేముల-చెర్లగూడెం, ఆరూరు-మెలిగిరిపేట, సదాశివపేట-మాచిరెడ్డిపల్లి, అనంత్‌సాగర్-సదాశివపేట, మోమిన్‌పేట రోడ్డు-అనంత్‌సాగర్, కొండాపూర్-ఎదురుగూడెం, గొల్లపల్లి--పరమేశ్వరగుట్ట, కొండాపూర్-నాగ్‌సాన్‌పల్లి, మారేపల్లి-సీహెచ్ కోనాపూర్ తదితర ప్రాంతాల్లో మొత్తం 54 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం, పునరుద్ధరణ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

## నిల్వ నీటిపై అప్రమత్తత..

• రెడ్డిపల్లిలో డ్రై డే నిర్వహణ



**నర్సాపూర్, ఆగస్టు 5 (జనంసాక్షి):** నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం "డ్రై డే" కార్యక్రమాన్ని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి నేతృత్వంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి, ఇళ్లలో, కుళాయిల వద్ద నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచడం వల్ల దోమలు వృద్ధి చెంది మలేరియా, డయేరియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న పాత నీటిని తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి వ్యాధులను నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు విశేషంగా సహకరించారు.

## దళితుల పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**అల్లాదుర్గం, ఆగస్టు 5(జనంసాక్షి):** దళితులపై దాడులు తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత సంఘాల నాయకులు అన్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో దళిత సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల పట్ల వివక్ష చూపుతూ దూషించిన అల్లాదుర్గ్ సర్పంచు భర్త సురేష్ గౌడ్ ను మరియు వారి తమ్ముడు ప్రతాప్ గౌడ్ పైన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు చేసి తక్షణమే అరెస్టు చేయాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి.. అరెస్టు చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు .ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు సంగమేశ్వర్, దేవరాజు టీపీసీసీ రాజ విభాగం కార్యదర్శి మాసన్నగారి నాగరాజు మాదిగ, నిరుడి శ్రీనివాసు, జోగు సాయిలు, టి ఎం ఆర్ పి ఎస్ ,మెదక్ జిలా అధ్యక్షులు, అరుణ్ శ్రీశైలం శ్రీరామ్, పవన్, బేడా బుడగ జంగం జన సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు వస్తం పాపయ్య, డప్పు రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో శ్రావణమాసం వేడుకలు

• కార్యనిర్వాణాధికారి శివ రుద్రప్ప





**రాయికోడ్, ఆగస్టు5(జనంసాక్షి):** మండల కేంద్రమైన రాయికోడ్ లో ప్రసిద్ధి చెందిన భద్రకాళి సమేత శ్రీ శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 13 నుండి నుండి సెప్టెంబర్ 12 వరకు శ్రావణమాస మహోత్సవ నిర్వహించినట్లు దేవాలయ కార్యనిర్మాణ అధికారి శివ రుద్రప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దేవాలయంలో లక్ష బిల్వర్చన కార్యక్రమం గత ఐదు సంవత్సరాల నుండి వైభవంగా నిర్వయిస్తున్నట్లు చెప్పారు. శ్రావణ శుద్ధ పాడ్యమి నుండి అమావాస్య వరకు నెలరోజుల పాటు ప్రతిరోజు స్వామివారికి బిల్వర్చన, అమ్మవారికి కుంకుమార్చన, కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక పూజల్లో పాల్గొన దలుచుకున్న భక్తుల దంపతుల కోసం 2,500 రుసుము నిర్ణయించారు.ఈ రుసుం చెల్లించిన భక్తులు గోత్రనామాలతో ప్రతిరోజు బిల్వార్చన కార్యక్రమము జరపబడునన్నారు. తదుపరి సెప్టెంబర్ 12 నుండి త్రిసుల స్నానం అలాగే భద్రకాళి సమేత శ్రీ వీరభద్రేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొనే భక్తులకు శేష వస్త్రములతో పాటు ప్రసాదాలు అందజేయనున్నారు. శ్రావణమాసంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ఈఓ విభూతి శివ రుద్రప్ప కోరారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**వెల్దండ, ఆగస్టు 05 (జనంసాక్షి):** తల్లిపాలే శిశువుకు ఆరోగ్యం కలుగుతుందని సూపర్వైజర్ శ్రీమతి అరుణ పేర్కొన్నారు. వెల్దండ మండలంలోని కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలను తప్పనిసరి తాపించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎక్కువగా పాలు గుడ్లు పండ్లు వివిధ రకాల చిరుధాన్యాలతో కూడిన వంటకాలను తీసుకోవాలని వివరించారు. ప్రతి బిడ్డకు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ అంగన్వాడి టీచర్లు మాసమ్మ,మెర్లిన్, అలివేలు,మల్లమ్మ,శివలీల ఫాతిమా ఏఎన్ఎం ఆశవర్కర్ యాదమ్మ, అనిత, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్రోల్మెంట్ లక్ష్య సాధనకు కృషి చేయాలి

• ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి



**తెలకపల్లి, ఆగస్టు 05, (జనంసాక్షి):** బడిబాట కార్యక్రమం ద్వారా ఈ విద్యా సంవత్సరానికి విద్యాశాఖ నిర్దేశించిన విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని సాధించేందుకు మరింత కృషి చేయాలని మండల విద్యాధికారి సి. శ్రీనివాస్ రెడ్డి ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్‌లో నమోదు లక్ష్యానికి కొంత వెనుకబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జడ్పీహెచ్ఎస్ గౌరెడ్డిపల్లి, జడ్పీహెచ్ఎస్ పెద్దూరు, జడ్పీహెచ్ఎస్ ఆలేరు పాఠశాలల్లో నమోదు లక్ష్యం పూర్తిగా సాధించకపోవడానికి గల కారణాలను విశ్లేషించారు. పాఠశాలల వారీగా, ఉపాధ్యాయుల వారీగా గుర్తించిన విద్యార్థులు, చేసిన అడ్మిషన్లపై సమీక్ష నిర్వహించారు. గౌరెడ్డిపల్లి కాంప్లెక్స్‌కు ఈ విద్యా సంవత్సరంలో 1,899 మంది నమోదు లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు 1,852 మంది విద్యార్థులు నమోదయ్యారని, ఇంకా 47 మంది విద్యార్థులను చేర్పించాల్సి ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చే వారం రోజుల్లో లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ సూచించారు. అలాగే అవకాశం ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో స్వచ్ఛందంగా ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు-డిజిటల్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



**భీమ్‌రాజ్, ఆగస్టు5(జనంసాక్షి):** సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించాలని పోలీస్ అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులే లక్ష్యంగా అనేక రకాల ఆన్‌లైన్ మోసాలు జరుగుతున్న నేపథ్యంలో, పాఠశాలలు మరియు కళాశాలల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. సైబర్ సురక్షితంగా ఉండటానికి విద్యార్థులు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు మరియు మార్గదర్శకాలు ఇక్కడ ఉన్నాయి:

**విద్యార్థులు పాటించాల్సిన ముఖ్య జాగ్రత్తలు:**

**వ్యక్తిగత సమాచారం:** అపరిచిత వ్యక్తులతో బ్యాంక్ వివరాలు, ఆధార్ లేదా ఫోన్ నంబర్లు పంచుకోవద్దు.

**రహస్య కోడ్‌లు:** ఫోన్‌కు వచ్చే ఓటీపీ (OTP), ఏటీఎం పిన్ (PIN) లేదా పాస్‌వర్డ్‌లను ఎవరికీ చెప్పకూడదు.

**అనుమానాస్పద లింకులు:** వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ లేదా ఎస్ఎంఎస్ లలో వచ్చే లాటరీ, పార్ట్-టైమ్ జాబ్ ఆఫర్ లింకులపై క్లిక్ చేయవద్దు.

సోషల్ మీడియా భద్రత: సోషల్ మీడియా ఖాతాలలో వ్యక్తిగత ఫోటోలు, లోకేషన్ వివరాలను పబ్లిక్‌గా ఉంచకూడదు. **ఖాతాల రక్షణ:** ప్రతి డిజిటల్ ఖాతాకు బలమైన పాస్‌వర్డ్ మరియు టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2-Step Verification) యాక్టివేట్ చేసుకోవాలి

## ఆత్మకూరులో అక్రమ దుకాణాల సముదాయాలు తొలగింపు



**ఆత్మకూర్, ఆగస్ట్ 5 (జనంసాక్షి):** ఆత్మకూర్ పురపాలక సంఘం పరిధిలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) గారి ఆదేశాల మేరకు బుధవారం నాడు ఎండోమెంట్ భూముల్లో ఏర్పాటు చేసిన అక్రమ దుకాణాలను మున్సిపల్ మరియు రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా తొలగించారు. ఎండోమెంట్ భూములను ఆక్రమించి ఏర్పాటు చేసిన మిగిలిన దుకాణాల యజమానులను కూడా వెంటనే ఆక్రమణలను తొలగించి, స్థలాలను ఖాళీ చేయాలని అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ/ఎండోమెంట్ భూములను ఎటువంటి అనుమతులు లేకుండా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.ప్రజలు ప్రభుత్వభూములను ఆక్రమించకుండా, అధికారుల సూచనలను పాటించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సీత్యా నాయక్, మున్సిపల్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం అవసరం

• జిల్లా విద్యాధికారి రోహిణి

**సంగారెడ్డి, ఆగస్టు 5(జనంసాక్షి):** విద్యార్థులకు చదువుతోపాటు నాణ్యమైన పౌష్టికాహారం అవసరమని జిల్లా విద్యాధికారి రోహిణి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఇంచార్జ్ ఎంఈఓ విద్యాసాగర్‌తో విద్యార్థుల బోధన, మధ్యాహ్న భోజన నిర్వహణ తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే కాకుండా మంచి భోజనం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు సమయపాలనతోపాటు విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత వారిపై ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



**చేర్యాల, ఆగస్టు 05 (జనంసాక్షి):** వీరన్నపేట గ్రామంలో చొక్కారావు దేవాదుల ప్రాజెక్టులో భాగంగా కెనాల్ నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా న్యాయమైన నష్టపరిహారం, భూమిలో ఉన్న బోర్‌వెల్లు, చెట్లు, పంటలు, డ్రిప్ వ్యవస్థలు, వ్యవసాయ నిర్మాణాలకు తగిన పరిహారం, ప్రతి రైతు అభ్యంతరాన్ని వ్యక్తిగతంగా పరిశీలించి తగిన న్యాయం చేయాలని గ్రామ సర్పంచ్ శైలజ శివశంకర్ ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్,వార్డ్ సభ్యులు, భూమి కోల్పోతున్న రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**మక్తల్, ఆగస్టు 05 (జనంసాక్షి):** మక్తల్ మండల పరిధిలోని దాసర్‌దొడ్డి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగన్వాడీ టీచర్ బసవలింగమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బాలమణి, మక్తల్ సెక్టార్ సూపర్‌వైజర్ మమత, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సి. హెచ్. జమ్‌రాజ్, డాక్టర్ శిరీష, ఎంపీడీవో రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అరవింద్, యుపిఎస్ ఉపాధ్యాయుడు గురురాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సువర్ణ, మంజుల, విజయలక్ష్మి, విజయమ్మ, నాగేంద్రమ్మ లతో పాటు గ్రామ పెద్దలు కాశమోల ఓబయ్య, సీఆర్ గోవింద్ రాజ్, ఆయా కేంద్రాల హెల్పర్లు, గర్భిణులు, బాలింతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అపరిచితుల వ్యక్తుల ఫోన్ కాల్‌కు స్పందించడం ప్రమాదం

• రేజింతల్ విద్యార్థునులకు సైబర్ నేరాలపై ఎస్సై సుజిత్ అవగాహన



**న్యాల్‌కల్, ఆగస్టు 05, (జనంసాక్షి):** అపరిచితుల వ్యక్తుల నుండి వచ్చే ఫోన్‌కాల్‌లను వెంటనే స్పందించకూడదని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించి, సరదాగా స్పందించడం పెను ప్రమాదమని హద్నూర్ ఎస్సై సుజిత్ సూచించారు. ప్రతినెల తొలి బుధవారం రోజున నిర్వహించే.."సైబర్ జాగృతి దివస్" కార్యక్రమంలో భాగంగా.. మండలంలోని రేజింతల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో.. కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత తరుణంలో యువత, విద్యార్థునులు చరవాణి వాడకం అధికమైందని, అపరిచితుల వ్యక్తుల ఫోన్ కాల్ పట్ల మరింతగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పాఠశాలకు చెందిన సిబ్బంది, గ్రామస్తులు ఎస్సై సుజిత్ నకు సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**జడ్చర్ల, ఆగస్టు 5 (జనంసాక్షి):** పట్టణంలోని ప్రేరణ బ్రిలియంట్ హైస్కూల్ విద్యార్థులు ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన క్రీడా సెలెక్షన్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయినట్లు ప్రిన్సిపల్ గోపీనాథ్ తెలిపారు. బుధవారం గోపీనాథ్ తెలుపుతూ ఈ నెల 7, 8 తేదీలలో వరంగల్ జిల్లా వేదికగా జరిగే 1వ రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారిలో మొదటి తరగతి విద్యార్థి హర్షవర్ధన్ అండర్-8 విభాగంలో 60 మీటర్ల పరుగుపందెం, నాలుగో తరగతి విద్యార్థి ఫైజాద్ అండర్-10 విభాగంలో లాంగ్ జంప్, ఏడో తరగతి విద్యార్థి సాయిసాన్వి అండర్-12 విభాగంలో షాట్‌పుట్ లో, సహస్ర అండర్-8 విభాగంలో లాంగ్ జంప్, దీపిక అండర్-10 విభాగంలో 200 మీటర్ల పరుగుపందెం, మూడో తరగతి విద్యార్థి సాక్షి అండర్-10 విభాగంలో 60 మీటర్ల పరుగుపందెం పోటీలకు ఎంపికై సత్తా చాటారు.

## జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు బూట్ల పంపిణీ




**కొత్తపల్లి ఆగస్టు 5 (జనంసాక్షి):** కొత్తపల్లి మండలంలోని బూనీడు గ్రామ జడ్పీహెచ్ఎస్ (హైస్కూల్) లో బుధవారం 376 మంది విద్యార్థులకు ప్రభుత్వం అందించిన బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పుష్పమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం బూట్లు అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, బుక్ కీపర్ లక్ష్మి, జీహెచ్ఎం నీలిమ, వరలక్ష్మి, శ్రీలత, భాను ప్రకాశ్ రెడ్డి, నర్సింలు, శివాజీ, చెన్నకేశవ రెడ్డి, రాణి, వనజ, తిమ్మారెడ్డి, రామ్ రెడ్డి, కవిత, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ సర్పంచుల సంఘం ఏకగ్రీవ ఎన్నిక

• అధ్యక్షుడిగా మహాదేవ్ సాగర్, గౌరవ అధ్యక్షుడిగా వెంకటయ్య యాదవ్







**శ్రీరంగాపూర్, ఆగస్టు 5(జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల సర్పంచుల సంఘానికి కొత్త కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండలంలోని సర్పంచులందరూ సమావేశమై ఏకాభిప్రాయంతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో నాగరల గ్రామ సర్పంచ్ జీ.మహాదేవ్ సాగర్ సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా, శేరిపల్లి గ్రామ సర్పంచ్ లియం. వెంకటయ్య యాదవ్‌లి ను గౌరవ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త కమిటీలో ఉపాధ్యక్షులుగా నాగసానిపల్లె సర్పంచ్ యం. సుజాత, ప్రధాన కార్యదర్శిగా తాటిపాముల సర్పంచ్ యం. శిరీష కోశాధికారిగా కంబాలాపూర్ సర్పంచ్ పి. విజయ్‌కుమార్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శులుగా శ్రీరంగాపూర్ యం. ముద్దేటి యాదవ్, జనంపేట ఈ. రాములు, వెంకటాపూర్ ఎస్. భారతి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడు మహాదేవ్ సాగర్ మాట్లాడుతూమండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తాం. ప్రభుత్వ పథకాలు ప్రతి గ్రామానికి అందేలా చూస్తాం. అని తెలిపారు.గౌరవ అధ్యక్షుడు వెంకటయ్య యాదవ్ మాట్లాడుతూ సర్పంచులందరి సహకారంతో మండల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం అని అన్నారు.

## గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**మనోపాడు, ఆగస్టు05(జనంసాక్షి):** మానవపాడు మండలం అమరవాయి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు,బాలింతలు, వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రపాల అవసరం, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారం, రక్తహీనత నివారణ, బాలామృతం వినియోగం వంటి అంశాలపై అధికారులు సమగ్ర అవగాహన కల్పించారు. ఎంపీడీవో రాఘవ, గ్రామ సర్పంచ్ పి.హుస్సేన్, మెడికల్ ఆఫీసర్ డా.యాకూబ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న తల్లి-శిశు సంక్షేమ సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణులు, బాలింతలు వైద్య సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్, అంగన్వాడీ సూపర్వైజర్ రేణుక, హెల్త్ సూపర్వైజర్ అక్కమ్మ, గ్రామ కార్యదర్శి నాగరాజు, ఉప సర్పంచ్ బుచ్చన్న, హెచ్ఎం శ్రీదేవి, ఏఎన్ఎం మాబి, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గర్భిణులు, బాలింతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెండింగ్ డీఏలు విడుదల చేసి.. పీఆర్సీ అమలు చేయాలి

• ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పోకల సతీష్



**ఉప్పునుంతల, (జనంసాక్షి):** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు సంవత్సరాల ఆరు డీఏలను విడుదల చేసి, కొత్త పీఆర్సీని వెంటనే అమలు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పోకల సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం ఉప్పునుంతల మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమైన ఆయన, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) నిరంతరం కృషి చేస్తోందన్నారు. మరో పది రోజుల్లో హెల్త్ కార్డుల అమలు పూర్తిస్థాయిలో జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, అనంతరం పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేసి పీఆర్సీని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను ఉన్నత పాఠశాలల్లో జీవో-25 ప్రకారం కొనసాగిస్తూ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రతి 15 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండేలా సర్దుబాటు చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఉప్పునుంతల మండల విద్యాధికారి జె. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎస్టీయూ 80 వసంతాల వైభవోత్సవం కరపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీధర్‌రావు, జిల్లా కౌన్సిలర్ వి. రాజు, మండల అధ్యక్షుడు కపిలవాయి విష్ణు, మండల కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవ లక్ష్యాలను వారంలోగా పూర్తి చేయాలి

• కొల్లూరు నర్సరీ తనిఖీలో ఎంపీఓ ఆదేశం



**నవాబ్‌పేట్,ఆగస్టు 05 (జనంసాక్షి):** కొల్లూరు గ్రామ పంచాయతీ నర్సరీని సందర్శించిన అధికారులు: వన మహోత్సవం లక్ష్యాలను వారంలోగా పూర్తి చేయాలని ఆదేశం మండల పరిషత్ అధికారి (MPO) మరియు సంబంధిత ఉన్నతాధికారులు ఈరోజు కొల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ నర్సరీని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నర్సరీలో పెరుగుతున్న మొక్కల నాణ్యతను, అందుబాటులో ఉన్న వివిధ రకాల మొక్కల వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వనమహోత్సవం' ప్లాంటేషన్ (మొక్కలు నాటే) కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీకి కేటాయించిన నిర్దేశిత ప్లాంటేషన్ లక్ష్యాలను రాబోయే ఒక వారంలోగా, వంద శాతం పూర్తి చేయాలని స్థానిక సర్పంచ్‌కు మరియు పంచాయతీ కార్యదర్శికి (గ్రా) స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు.

## కావేరమ్మపేటకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మార్చాలని విజ్ఞప్తి

• జడ్చర్ల, కావేరమ్మపేట ప్రజల కోరిక




**జడ్చర్ల, ఆగస్టు 5 (జనంసాక్షి):** ప్రభుత్వ కార్యాలయాలు సొంత భవనాలలో ఉండాలన్న ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా జడ్చర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కావేరమ్మపేటలోని పాత మున్సిపల్ కార్యాలయ భవనానికి మార్చాలని స్థానిక ప్రజలు, పార్టీలకు అతీతంగా నాయకులు విజ్ఞప్తి చేశారు. బుధవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట పాత మున్సిపల్ కార్యాలయంలో జడ్చర్ల, కావేరమ్మపేట పరిధి 9 వార్డుల ప్రజలు, పార్టీలకు అతీతంగా నాయకులు అధిక సంఖ్యలో సమావేశమై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం పలు కీలక అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం బాదేపల్లి గంజి ప్రాంతంలో అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చితే ప్రభుత్వానికి అద్దె భారం తప్పుతుందని కోరారు.

అందుకోసం కావేరమ్మపేటలోని పాత మున్సిపల్ కార్యాలయ భవనంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కావలసిన అన్ని రకాల వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని, ప్రస్తుతం ఆ భవనం నిరుపయోగంగా వృథాగా మారుతోందని తెలిపారు. అట్టి కార్యాలయం ఇక్కడ ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజలకు వ్యాపార నిమిత్తం ఆర్థికంగా బాగుపడే అవకాశం ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వానికి కూడా అదనంగా ఆదాయం సమకూరుతుందని వారు అభిప్రాయపడ్డారు. సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి జడ్చర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కావేరమ్మపేటకు మార్చేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## గుంజేట్టి గ్రామాభివృద్దే ప్రధాన ఎజెండా

• ఫిర్యాదు, విమర్శలతో అభివృద్ధిని ఆపలేరు
• సొంత నిధులతో సీసీ కాలువల నిర్మాణం చేపడుతున్నాం
• గుంజేట్టి సర్పంచ్, బీఆర్ఎస్ యువనేత దేశెట్టి పాటిల్



**న్యాల్‌కల్, ఆగస్టు 05(జనంసాక్షి):** ఫిర్యాదులు, విమర్శలతో అభివృద్ధిని అడ్డుకోలేరని, గ్రామాభివృద్దే ప్రధాన ఎజెండా అని, సొంత నిధులతో సీసీ కాలువల నిర్మాణాన్ని చేపడుతున్నామని మండలంలోని గుంజేట్టి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ యువనాయకుడు దేశెట్టి పాటిల్ అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీలో ఉన్న అరకొర నిధుల కారణంగా.. స్మశాన వాటికకు వెళ్లి దారిలో మురుగు చేరడంతో.. తన సొంత నిధులతో సీసీ కాలువల నిర్మాణ పనులను కొనసాగిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులను దుర్వినియోగానికి పాల్పడుతున్నారని నిరాధారమైన విమర్శలు చేయడం ఎంత మాత్రం సరికాదని ఖండించారు. ఓ స్వచ్ఛంద సంస్థ, తన సొంత నిధులతో గ్రామంలో విశ్వగురు శ్రీ మహాత్మా బసవేశ్వరిడి విగ్రహం ఏర్పాటు, బీరప్ప దేవాలయం అభివృద్ధి, గ్రామ దేవత (ఉరడమ్మ) జాతర, తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. గ్రామ శివారులోని సర్వే నంబర్ 5లో గల1.26 ఎకరాల అసైన్డ్ భూమిని ఓ నాయకుడు కుటుంబ సభ్యులకు పట్టామార్పు చేసుకోవడం పట్ల ఈ పాటికె జిల్లా పాలనాధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని, విచారణ కొనసాగుతుందని వివరించారు. విచారణ చేపట్టడంలో జిల్లా ఉన్నతాధికారులు ఆలస్యాన్ని కొనసాగిస్తే తాజాగా వచ్చిన జిల్లా కలెక్టర్ కు తిరిగి ఫిర్యాదు చేస్తామని మీడియా సమావేశంలో వివరించారు. రెవెన్యూ, గ్రామ పంచాయతీ చట్టాలకు విరుద్ధంగా వ్యవసాయ భూమిని గుంటలు, గుంటలుగా విక్రయించడంపై ఈ పాటికె ఫిర్యాదు చేయడంతో విచారణ కొనసాగుతుందని వివరించారు. మీడియా సమావేశంలో ఉప సర్పంచ్ జీవన్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నీళ్లు ఇవ్వాలి: మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి



**కల్హేర్, ఆగస్టు 5(జనంసాక్షి):** నల్లవాగు ప్రాజెక్టు నుంచి ఆలుగు పారుతున్న నీటిని వృథాగా వదిలేయకుండా రైతులకు, చెరువులకు విడుదల చేయాలని కల్హేర్ మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రాజెక్టులో నీరు సమృద్ధిగా ఉన్నప్పటికీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే రైతుల అవసరాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.

పంటల సాగుకు అత్యవసరమైన ఈ సమయంలో కుడి, ఎడమ కాలువలను వెంటనే శుభ్రపరచి నీటిని విడుదల చేస్తే రైతులతో పాటు మండలంలోని చెరువులు కూడా నిండుతాయని అన్నారు. నీటిని సకాలంలో విడుదల చేయడంలో జరుగుతున్న జాప్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రచార కార్యక్రమాలు, ఫోటోలకు ప్రాధాన్యం ఇవ్వడం కంటే రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకుని కాలువల ద్వారా సాగునీటిని అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా కో-ఆప్షన్ సభ్యులు అలీ, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు గాని, మాజీ ఉప సర్పంచ్ సాయిలు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు ప్రభు గౌడ్, బాలయ్య,సాయిరాం,ప్రమోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నంగులగడ్డ తండాలో తల్లిపాల వారోత్సవాలు




**బాలానగర్, ఆగస్టు 05 (జనంసాక్షి):** బాలానగర్ మండలంలోని చెన్నంగులగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, పోషకాహారం అవసరంపై అవగాహన కల్పించారు. బిడ్డ జన్మించిన గంటలోపే ముర్రు పాలు పట్టించాలని, ఆ పాలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచే అమూల్యమైన పోషకాలు ఉంటాయని వివరించారు.

శిశువుకు తొలి ఆహారం తల్లిపాలేనని, తల్లిపాలు అమృతంతో సమానమని తెలిపారు. గర్భిణులు, బాలింతలు పోషకాహార లోపం రాకుండా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న గుడ్లు, పాలు, ఒకపూట భోజనం తదితర పోషకాహారాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.

పిల్లల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలతో పాటు సమతుల్య పోషకాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో చెన్నంగులగడ్డ తండా సర్పంచ్ నీనావత్ శ్రీను నాయక్, గ్రామ కార్యదర్శి కీర్తిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు ఎం. సునీత, సుజాత, హెల్పర్ జమునతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## వనపర్తిలో సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి రూ.20 లక్షలు



**వనపర్తి బ్యూరో, ఆగస్టు 5 (జనంసాక్షి):** వనపర్తి జిల్లా కేంద్రంలో సురవరం ప్రతాపరెడ్డి పేరుతో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్ డి ఎఫ్) కింద రూ.20 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు జారీ చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ఇటీవల రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార & ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తి పర్యటన సందర్భంగా స్థానిక జర్నలిస్టులు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు శాశ్వత వేదికగా నిలిచేలా సురవరం ప్రతాపరెడ్డి పేరుతో ప్రెస్ క్లబ్ భవనం నిర్మించాలని వారు కోరారు. జర్నలిస్టుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రతిపాదనకు ఆమోదం తెలుపుతూ ప్రత్యేక అభివృద్ధి నిధి నుంచి రూ.20 లక్షలు మంజూరు చేయించారు. ఈ మేరకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు జారీ చేసింది.

నిర్మించనున్న ప్రెస్ క్లబ్ భవనం జర్నలిస్టుల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, వృత్తి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రంగా ఉపయోగపడటంతో పాటు ప్రజలకు, మీడియాకు మధ్య సమర్థవంతమైన సమాచార వేదికగా నిలుస్తుందని తెలిపారు.

జర్నలిస్టుల సంక్షేమం, మీడియా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జర్నలిస్టుల వినతి మేరకు వెంటనే నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు జిల్లా అధ్యక్షులు డి మాధవరావు, జర్నలిస్టుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• స్థానిక ఎస్సై యం.రమేష్



**తెలకపల్లి, ఆగస్టు 05, (జనంసాక్షి):** సైబర్ నేరాల నుంచి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై యం. రమేష్ బుధవారం మండలం ప్రజలకు సూచించారు. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ మోసాలు కూడా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఈ-మెయిల్స్, సోషల్ మీడియా లింకులను నమ్మి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఏటీఎం కార్డు వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డు వంటి గోప్యమైన సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. ఆకర్షణీయమైన బహుమతులు, ఉద్యోగాలు, పెట్టుబడుల పేరుతో వచ్చే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే సమయాన్ని వృథా చేయకుండా 1930 సైబర్ హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని, అలాగే www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయవచ్చని చెప్పారు. సైబర్ నేరాల నివారణలో ప్రజల అప్రమత్తతే ప్రధాన ఆయుధమని ఎస్సై పేర్కొన్నారు.

# తల్లిపాలే శిశువుకు సంపూర్ణ రక్షణ కవచం

- **గుమ్మడిదలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం**

**గుమ్మడిదల, ఆగస్టు 5 (జనంసాక్షి):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని గుమ్మడిదల గ్రామంలోని గిరిజ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఎస్. మధుకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని అన్నారు. పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువుకు అవసరమైన పోషకాలు అందడంతో పాటు అనేక అంటువ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని వివరించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని తెలిపారు. శిశువుకు తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని, అనంతరం తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే బాలామృతం పోషకాహార ప్రాముఖ్యతను వివరించిన ఆయన, తల్లులు పాలిచ్చే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, శిశువుకు తల్లిపాలు సరిపోతున్నాయో లేదో గుర్తించే విధానాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ శ్రీనివాస్, సూపర్వైజర్ మంజుల, ఏఎన్ఎం స్వరూప, అంగన్‌వాడీ కార్యకర్తలు శైలజ, గిరిజ, మంగమ్మ, గర్భిణీలు, పాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

# రాజేందర్ రెడ్డి అందించిన కళా సేవలు చిరస్మరణీయం



**నారాయణపేట ఆగస్టు 5(జనం సాక్షి):** గాయకుడు రాజేందర్ రెడ్డి బాలకేంద్రంలో తబలా వాయిద్యా కారులుగా ఉంటూ తనవంతు గా ఎందరో చిన్నారుల్లో దాగి ఉన్న కళలను వెలికి తీసి తనవంతు గా చేసిన కృషి చిరస్మరణీయమని సీనియ ర్ శివ మాల దారణ గురు స్వామి బండి గోపాల్ రెడ్డి ఎస్పి బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి అన్నారు బుధవారం రాజేందర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్బంగా ఆయన చిత్ర పటానికి బాలు అభిమానసంఘం బాలకేంద్ర సిబ్బంది ఆధ్వ ర్యంలో పూల మాలలు వేసి నివాళ్ళర్పించి అయన సేవాలు కొనియాడారు ఈ కార్యక్రమంలో సంగనర్సిం హులు వసంత్ కుమార్ ప్రభాకర్ రెడ్డి అనంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై బీఎల్వోలతో సమీక్ష


- **ఆర్డీవో ఈ. అర్చన**



**తెలకపల్లి, ఆగస్టు 5,(జనంసాక్షి):** మండల తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆర్డీవో ఈ. అర్చన ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్వో మొబైల్ యాప్‌లోని "తార్కిక వ్యత్యాసాలు" విభాగంలో నమోదైన ఓటర్ల వివరాలను పరిశీలించి, వాటిని క్షేత్రస్థాయిలో ధ్రువీకరించి సకాలంలో పరిష్కరించాలని బీఎల్వోలు, బీఎల్వో పర్యవేక్షకులకు ఆర్డీవో సూచించారు. ఓటరు జాబితా పూర్తిగా ఖచ్చితంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ విజయ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్, మండలంలోని బీఎల్వోలు, బీఎల్వో పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి రూ.3 లక్షల సీఎంఆర్‌ఎఫ్ ఎల్ఓసీ అందజేత

- **ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి**



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 5 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం గంగారమ్ గ్రామానికి చెందిన గుంటి శ్యామ్ సాగర్ ఆరోగ్య సమస్యతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ని కలిసి తమ పరిస్థితిని వివరించి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వారి విజ్ఞప్తిపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3,00,000 లక్షలు) విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేయించారు. ఈ కార్యక్రమం లో హరీష్ రెడ్డి, వీరేందర్ రెడ్డి మరియు తదిరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైబర్ భద్రత రాయబారులుగా మారాలి: జిల్లా ఎస్పీ సునిత రెడ్డి






**వనపర్తి,బ్యూరో ఆగస్టు (జనంసాక్షి):** సైబర్ నేరాల నిర్మూలనలో విద్యార్థుల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్షా కా తిరంగా - సైబర్ స్వతంత్ర తెలంగాణ" కార్యక్రమంలో భాగంగా బుధవారం వనపర్తి స్కాలర్స్ జూనియర్ కళాశాలలో సుమారు 700 మంది విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రత్యేక సైబర్ జాగృతి పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పెట్టుబడి యాప్‌లు, నకిలీ ట్రేడింగ్ వెబ్‌సైట్లు, డిజిటల్ అరెస్ట్, ఫేక్ లోన్ యాప్‌లు, ఓటీపీ, కేవైసీ, ఉద్యోగాలు, సోషల్ మీడియా పేరుతో జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "ఆగు--ఆలోచించు--నిజం నిర్ధారించు--సైబర్ భద్రత పెంచు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఆగస్టు నెల మొత్తం జిల్లాలో పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పరిశ్రమలు, గ్రామ పంచాయతీలు, మహిళా సంఘాలు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలకు సైబర్ భద్రతపై అవగాహన కల్పిస్తూ లిలి"సైబర్ భద్రత రాయబారులు"లిలిగా మారాలని పిలుపునిచ్చారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 జాతీయ సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.inలో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ గిరిబాబు, సీఐ సుగంధరత్నం, సైబర్ క్రైమ్ సీఐ శ్రీను నాయక్, ఎస్సైలు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ




**మల్దకల్, ఆగస్టు 5 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ శ్రీలతరెడ్డి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా చరిత్రలోనే మొదటిసారి ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ ఈ సంవత్సరం నుండి జరగడం విద్యార్థులకు శుభదాయకమని తెలియజేశారు. ప్రతి విద్యార్థికి ఉచిత అడ్మిషన్లతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ జరుగుతున్నప్పటికీ పాఠ్యాంశాలు రాసుకోవడం కోసం నోటు పుస్తకాలు కొనుగోలు చేయడానికి ఇబ్బందికర పరిస్థితి ఉంది అని గ్రహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరము నుండి ఉచిత నోట్ పుస్తకాలు ఇవ్వడం ద్వారా విద్యార్థుల చదువుకు ఎంతో దోహదం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భాగ్యలక్ష్మి, రామాంజనేయులు గౌడ్, రాఘవేంద్ర, మాధురి, శ్రీకాంత్, సుధాకర్, రంగస్వామి,ఇఫ్తికర అహ్మద్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్.టి.యు.టెట్ మెటీరియల్ ఉపాధ్యాయులకు ఉపయోగకరం

- **జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్ కుమార్**



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 5 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన టెట్ మెటీరియల్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి కే.రమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, టెట్ పాస్ కానీ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మెటీరియల్‌ను రూపొందించిన నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత కోసం, సమస్యల పరిష్కారం కోసం 80 సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు అనిల్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ నాగర్‌కర్నూల్ మండల శాఖ అధ్యక్షులు బాలస్వామి, తాడుర్ మండల శాఖ అధ్యక్షులు సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన**



**రాజోలి, ఆగస్టు 5 (జనంసాక్షి):** రాజోలి మండల కేంద్రంలోని జిల్లా జడ్పీ పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని రాజోలి ఎస్ఐ కిరణ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, నకిలీ లింకులు, సోషల్ మీడియా మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్ వంటి గోప్యమైన సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని విద్యార్థులకు వివరించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు ఇంటర్నెట్, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత ఆశయాలను కలిగి ఉండాలి

- **కళాశాల ప్రిన్సిపాల్ నరసింహ చారి**



**చేర్యాల, ఆగస్టు 05(జనంసాక్షి):** విద్యార్థులు ఉన్నత ఆశయాలను కలిగి ఉన్నత స్థానంలో స్థిరపడి సమాజంలో అందరికీ ఆదర్శంగా ఉండాలి అని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల చేర్యాలప్రిన్సిపాల్ నరసింహ చారి విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో నూతన విద్యార్థులకు స్వాగతోత్సవ కార్యక్రమం (ఫ్రెషర్స్ పార్టీ) నిర్వహించిన సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నిత్యజీవితంలో విద్యార్థులు క్రమశిక్షణను కలిగి ఉండాలి అని, సమయాన్ని సద్వినియోగం చేసుకొని చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు సోదర భావంతో కలిసిమెలిసి ఉండి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించి వారి ద్వారా ఆశీస్సులతో వారి లక్ష్యాలను అందుకోవాలని తెలిపారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనిప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానము చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లి పాలే సంపూర్ణ ఆరోగ్యం... రక్షణ కవచం : జిల్లా కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట జిల్లా బ్యూరో ఆగస్టు5(జనంసాక్షి):** తల్లిపాలు అనేవి కేవలం ఆహారం మాత్రమే కాదని,సంపూర్ణ ఆరోగ్యం బిడ్డకు ప్రకృతి ప్రసాదించిన తొలి రక్షణ కవచమని జిల్లా కలెక్టర్ ప్రియాంక తెలిపారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం నారాయణపేట మండలం జాజాపూర్ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,బిడ్డ పుట్టిన మొదటి గంటలో వచ్చే లేత పసుపు రంగు పాలను ముర్రుపాలు (కొలస్ట్రం) అని పిలుస్తారని, చాలా మంది దీనిని సాధారణ పాలుగా భావించినప్పటికీ, వాస్తవానికి అది బిడ్డకు అందించే తొలి టీకా వంటి దని తెలిపారు. శిశువులో రోగనిరోధక శక్తిని పెంచి, అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుం చి రక్షించే గుణాలు ఈ పాలలో ఉంటాయని చెప్పారు.అందువల్ల ప్రతి బిడ్డకు పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు తప్ప నిసరిగా ఇవ్వాలని సూచిం చారు.ఇటీవలి కాలంలో తల్లిపాల విషయంలో అనేక అపోహలు వ్యాపిస్తు న్నాయని ఆమె పేర్కొన్నా రు. ముఖ్యంగా సిజేరియన్ ప్రసవం అనంతరం పాల బాటిళ్లు కొనుగోలు చేయాలని లేదా బిడ్డకు తేనె, ఇత ర పదార్థాలు ఇవ్వాలని కొందరు సూచిస్తున్నారని, ఇవన్నీ శాస్త్రీయంగా సరై నవి కావని ఆమె స్పష్టం చేశారు.పిల్లలను కనడం, తల్లిపాలు ఇవ్వడం అనేవి ప్రకృతి సిద్ధమైన ప్రక్రియల ని,సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారాన్ని నమ్మకుండా వైద్యుల సూచ నలను మాత్రమే పాటించా లని కోరారు.బిడ్డ పుట్టిన తర్వాత మొదటి ఆరు నెల ల పాటు తల్లిపాలు మాత్ర మే ఇవ్వాలని, నీరు,తేనె, పాలపొడి లేదా ఇతర ఆహా ర పదార్థాలు అవసరం లేద న్నారు. కొన్ని సందర్భాల్లో తల్లికి వెంటనే పాలు రాక పోయినా భయపడాల్సిన అవసరం లేదని, మంచి పోషకాహారం తీసుకుంటూ వైద్యుల సలహాలు పాటిస్తే తల్లిపాలు సహజంగానే వస్తాయని తెలిపారు.గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపుతారని,అయితే బిడ్డ పుట్టిన తర్వాత తల్లి ఆరో గ్యం చాలాసార్లు నిర్లక్ష్యానికి గురవుతుందని అన్నారు. ఈ పరిస్థితి మారాల్సిన అవసరం ఉందని, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా పెరుగుతుందని పేర్కొన్నారు.పాలిచ్చే తల్లు లు కూడా పోషకాహారం తీసుకోవడంతో పాటు వైద్యుల సూచన మేరకు ఐరన్,కాల్షియం మాత్రల ను కొనసాగించాలని సూచించారు.పిల్లలు పుట్టి న తర్వాత కొన్ని ఆహార పదార్థాలు తినకూడదనే అపోహలు ఇప్పటికీ ఉన్నాయని,అయితే శాస్త్రీయంగా అలాంటి నిషేధాలు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు, పాలు,గుడ్లు, నాన్‌వెజ్ వంటి సమతుల ఆహారాన్ని వైద్యులు నిషేధించనంత వరకు తీసుకోవచ్చని తెలి పారు.మన ఇంట్లో పండిం చే జామపండ్లు, ఆకుకూర లు, కూరగాయలు,పప్పులే ఉత్తమ పోషకాహారమని, ఖరీదైన విదేశీ పండ్ల కోసం వెతకాల్సిన అవసరం లేద ని చెప్పారు.ఆరు నెలలు పూర్తయిన తర్వాత తల్లి పాలతో పాటు మెత్తగా చేసి న అన్నం, పప్పు, కూరగా యలు వంటి ఘన ఆహారా న్ని ప్రారంభించాలని, అదే సమయంలో తల్లిపాలను కూడా కొనసాగించాలని సూచించారు.ఆశా కార్యక ర్తలు, అంగన్‌వాడీ సిబ్బం ది,ఏఎన్ఎంలు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య వ్యవస్థ కు మొదటి దూతలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి గర్భిణికి సరైన అవగాహన కల్పించి,సురక్షిత ప్రసవా నికి మార్గనిర్దేశం చేయడం తో పాటు తల్లిపాల ప్రాము ఖ్యతను ప్రతి కుటుంబానికి వివరించాలనిసూచించారు.ఇటీవలి కాలంలో తీవ్రమైన రక్తహీనతతో బాధపడుతు న్న గర్భిణులు కూడా కనిపిస్తున్నారని, అలాంటి వారి ని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని అధి కారులను ఆదేశించారు. సమయానికి చికిత్స అందిస్తే తల్లి, బిడ్డ ఇద్దరి ప్రాణా లను కాపాడవచ్చని తెలిపా రు.ప్రపంచ తల్లిపాల వారో త్సవం అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాద ని,ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలనే సంకల్పానికి ప్రతీక అని పేర్కొన్నారు."మొదటి గంటలో తల్లిపా లు... మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే... ఆరోగ్యవంతమైన తల్లి...ఆరోగ్యవంతమైన బిడ్డ... ఆరోగ్యవంతమైన సమాజం..."అనే సందేశాన్ని ప్రతి కుటుంబానికి చేరవేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూ ఓ) రాజేందర్ గౌడ్, డిప్యూ టీ డీఎంహెచ్ఓ సిద్దప్ప, డీసీపీవో కరిష్మా, సీడీపీవో వెంకటేశ్వరమ్మ, కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, ఎంఎల్ హెచ్‌పీలు,ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

### వి.బి.జి.రాంజీ ఉద్యోగులకు

## పే.స్కేల్ అమలుపరచాలని ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేత



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 5 (జనంసాక్షి):** నాగర్ కర్నూలు జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో వి.బి.జి.రాంజీ ఉద్యోగులకు పే.స్కేల్ అమలు చేయాలని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని ఆయన వెంటనే స్పందించి గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు తో మాట్లాడి లెటర్ పెట్టి ఆమె దృష్టికి తీసుకుపోయి మీ సమస్య పరిష్కారం అయ్యే దిశగా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్ నల్లగంటి బాలయ్య, చంద్రశేఖర్, చంద్ర, సిద్ధార్థ, క్రాంతి కుమార్, రాజేష్ కుమార్, జీవన్ ప్రకాష్, శ్రీనివాసులు, ఇసాక్, మల్లికార్జున్, మహేందర్ మంజుల, మానస, లక్ష్మి, వెంకటేష్ 5 మండలాల వి.బి.జి. రామ్ జి.సిబ్బంది పాల్గొన్నారు.

## విజన్ ఇండియా -2047 జాతీయ సదస్సు తో పాలమూరు ఖ్యాతిని దేశ వ్యాప్తంగా చాటుతాం

మొదటి రోజు ప్రారంభ సమావేశాలు రంగారెడ్డి జిల్లా కొత్తూరు దగ్గరలో గల కన్హా శాంతివనంలో అలాగే రెండవ రోజు సమావేశాలు మహబూబ్ నగర్ లోని పాలమూరు యూనివర్సిటీ లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని జాతీయ స్థాయి నుండి వచ్చే అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు . ఈ విజన్ -2047 జాతీయ సదస్సుకి రాష్ట్ర మరియు జిల్లా ప్రజా ప్రతినిధులతో పటు అధికారులందరికీ ఆహ్వానం పత్రాలు అందించామని తెలిపారు. యూనివర్సిటీ విద్యార్థులు కూడా పాల్గొం టున్నారని, రెండవ రోజు నిర్వహించే యూత్ సదస్సులో విద్యార్థులు భాగస్వామ్యంతో నిర్వహిస్తామని తెలిపారు.

ఈ సదస్సును విజయవంతం చేసేందుకు యూనివర్సిటీలో కమిటీలు వేసి పని విభజన చేశామని అయన తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ సదస్సు కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, ప్రవీణ, కుమార స్వామి భూమయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వానలతో గ్రామాల్లో దుర్వాసన..దోమల దండయాత్ర

- **బ్లీచింగ్ పౌడర్ చల్లని అధికారులు..ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం**
- **చినుకు పడితేచాలు చెరువుల మారుతున్న వీధి..రోడ్లు**

**మహమ్మదాబాద్, ఆగస్టు 5 (జనంసాక్షి):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు పూర్తిగా దిగజారాయి. వీధులు,మురుగు కాల్వలు దుర్వాసన వెదజల్లుతుండగా,సాయంత్రం కాగానే దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లడం,ఫాగింగ్ నిర్వహించడం వంటి చర్యలు చేపట్టకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడిచినా ఇప్పటి వరకు చాలా గ్రామాల్లో ఒక్కసారి కూడా బ్లీచింగ్ పౌడర్ చల్లలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మురుగు కాల్వల్లో నిల్వ నీరు పేరుకుపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి,డెంగ్యూ,వైరల్ జ్వరాలు తదితర వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చీకటి పడితే చాలు దోమలతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతున్నారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు.

ఇప్పటికైనా గ్రామ పంచాయతీలు,సంబంధిత అధికారులు స్పందించి మురుగు కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు ఫాగింగ్ నిర్వహించి,పారిశుద్ధ్య చర్యలను వేగవంతం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### అంగన్వాడీ

## కేంద్రంలో సీడీపీవో విచారణ

- **షోకాజ్ మెమో నోటీసులు జారీ**

**జడ్చర్ల, ఆగస్టు 5 (జనంసాక్షి):** జడ్చర్ల పురపాలకలోని నాగసాల అంగన్వాడీ కేంద్రానికి టీచర్ (కార్యకర్త) ఉండగా ఆమె ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలిని నియమించుకొని అంగన్వాడీ కేంద్రం నడుపుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అంగన్వాడీ టీచర్ సక్రమంగా కేంద్రానికి రావడం లేదని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

ఈ సమాచారం తెలుసుకున్న సీడీపీవో శోభారాణి మంగళవారం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల తల్లిదండ్రులను విచారించారు. అంగన్వాడీ టీచర్, మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ మేరకు బుధవారం అంగన్వాడీ టీచర్‌కు, సూపర్ వైజర్‌కు శోకాజు మెమోలను డిడబ్ల్యుఓ జరీనా బేగం అందజేశారని, సంబంధిత ఫైలును ఉన్నతాధికారులకు అందిస్తున్నట్లు సీడీపీవో శోభారాణి తెలిపారు.

## ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహణ



**మల్లకల్, ఆగస్టు 5 (జనంసాక్షి):** మండలంలోని పి.యం.శ్రీ.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మండల విద్యాధికారి జి.సురేష్ అధ్యక్షత వహించారు. విద్యార్థుల నమోదు పెంపు, సిబ్బందిహాజరు, విద్యార్థులహాజరు ,బేస్‌లైన్ ఎఫ్ ఏ వన్,ఫలితాల విశ్లేషణ, డ్రాప్‌బాక్స్ నిర్వహణ ,ఆధార్ నమోదు, నవీకరణ ,అపార్ ఐడీల నమోదు, యూ-డైస్ సమాచార నవీకరణ,కిచెన్ గార్డెన్ నిర్వహణగ్యాస్ కనెక్షన్ వినియోగం,మధ్యాహ్న భోజన పథకం యాప్‌లో మెనూ నమోదు,బిల్లుల ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ నమోదు ఇతర విద్యాశాఖ పురోగతి,ఈ సందర్భంగా ఎంఈఓ జి.సురేష్ మాట్లాడుతూ,ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి అంశాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని,విద్యార్థుల నమోదు,హాజరు,విద్యా ప్రమాణాల పెంపు,సంక్షేమ పథకాల అమలులో ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ప్రతి పాఠశాల ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతంగా సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.